విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 08 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఆ నిధులు ఎలా సరిపోతాయ్?

- శంకర్‌విలాస్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరానికి తలమానికంగా నిలిచి దశాబ్దాల పాటు ప్రజా సేవలో తరించిన శంకర్ విలాస్ బ్రిడ్జి స్థానంలో నూతనంగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణం నగర ప్రజల చిరకాల వాంఛ అని, ఎంపీ చొరవతో ప్రజల కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. గుంటూరు హిందూ కళాశాల కూడలి నుంచి లాడ్జిసెంటర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణానికి -మిగతా 2 లో ...

వక్ఫ్ బిల్లు వ్యతిరేక శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును అడ్డగోలుగా రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చాలా దారుణమని సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ దుయ్యబట్టారు. సోమవారం మచిలీపట్నం రాజుపేట షాదీ ఖానా నుండి కోనేరు సెంటర్ వరకు వామపక్షాలు, ముస్లిం సోదరుల, ప్రజాస్వామ్యవాదుల శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో -మిగతా 2 లో ...

పవన్‌కళ్యాణ్ పర్యటన విద్యార్థులకు శాపం

- 30మంది విద్యార్థులను జేఈఈ పరీక్షకు అనుమతించని వైనం..
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన విద్యార్థులకు శాపంగా మారింది. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలతో 30మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్షకు హాజరు కాలేకపోవడం బాధాకరమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ సీఎం కాన్వాయి వెళ్లిన అనంతరం విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లేసరికి -మిగతా 2 లో ...

ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్ని చైతన్యవంతులను చేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేసేందుకు సీపీఐ దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ చెప్పారు. సీపీఐ నిర్వహిస్తున్న దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్య క్రమాల్లో భాగంగా సోమవారం 16వ రోజు పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల కేంద్రంలో ప్రచార కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తుంగలో తొక్కిందని, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నదని ఆరోపించారు. ఇందువల్ల సామాన్య మధ్య తరగతి ప్రజలకు విద్య, వైద్యాన్ని దూరం చేస్తుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక దుష్ట పాలనపై, మతోన్మాద విధానాలు, ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన -మిగతా 2 లో ...

ముందస్తు తరగతులు, అడ్మిషన్లు నిలిపివేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్రంలోని విద్యాసంస్థలలో జరుగుతున్న ముందస్తు తరగతులు, అక్రమ అడ్మిషన్లను తక్షణమే నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ డిమాండ్ చేశారు. స్థానిక గాంధీనగర్‌లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పాశం వెంకటేష్ మాట్లాడుతూ తెనాలి నియోజవర్గంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రులను -మిగతా 2 లో ...

ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోండి

ఈ నెల 17 వరకు ప్రత్యేక నమోదు శిబిరాలు : కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ కోరారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖలు, సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులతో పాటు ఓలా, బ్లింకిట్, స్విగ్గి, జోమోటో వంటి అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక నమోదు శిభిరాలపై కార్మిక శాఖ రూపొందించిన అవగాహన పోస్టర్లను సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలను చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందన్నారు. అన్‌లైన్ ప్లాట్ ఫాం కార్మికులు, గిగ్ కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఆరోగ్య యోజన పథకాన్ని -మిగతా 2 లో ...

ఖాళీ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు

డంపింగ్ యార్డులుగా మార్చే ప్రాంతాల్లో సీసీ కెమేరాలు : కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు నియోజకవర్గంలోని మొవ్వలో ప్రధాన రహదారులు పక్కన చెత్త వేసి డంపింగ్ యార్డుగా మార్చే ప్రాంతాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని, ఖాళీ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు ఉంటాయని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. గ్రామంతోపాటు మొవ్వ కూచిపూడి ప్రధాన రహదారిపై హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంతంలో కూడా సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరికపై పంచాయతీ కార్యదర్శికి సూచించారు. మొవ్వలో శానిటేషన్ పనులను ఆయన స్థానిక అధికారులతో కలిసి సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కోపరేటివ్ బ్యాంక్ రోడ్డు, ఇండియన్ బ్యాంకు రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక రోడ్డుపై మురుగునీరు నడుస్తూ ఉండి దుర్గంధం వెదజల్లడంతో నిత్యం ఆ రహదారిపై ప్రయాణించే కాలేజీ విద్యార్థులు కానీ ప్రజలు గాని అస్వస్థతలోనే ప్రమాదం ఉందని సత్వరం డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కేడీసీసీ బ్యాంకు రహదారిలో గల మురుగునీటిపారుదలపై వచ్చిన -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఆ నిధులు ఎలా సరిపోతాయ్?

రూ.170 కోట్లు అవసరమని అంచనా వేశారని, కానీ కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.98 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు. అరకొర నిధులతో బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపించే ప్రమాదం ఉందని, లేకుంటే బ్రిడ్జి పొడవును తగ్గించే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన ప్రయోజనమెవరికని ప్రశ్నించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నాణ్యత ప్రమాణాలతో బ్రిడ్జి నిర్మాణం జరగాలని, దీనికి అవసరమైన రూ.170 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, కాబోతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లు వ్యతిరేక శాంతి ర్యాలీ

ఆమోదించి రాజ్యసభకు సిఫార్సు చేయడం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కడమేనని ఆయన అన్నారు. ఈ బిల్లు ఆమోదాన్ని ప్రతిపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం, డీఎంకె, కాంగ్రెస్ పార్టీ తదితరు పార్టీలు దానిపై చర్చించి వ్యతిరేకించిరా బీజేపీ ప్రభుత్వం ఎవరి మాట లెక్క చేయకుండా బిల్లును పాస్ చేసి రాజ్యసభకు ఆమోదించటం ప్రస్తుతానికి ముస్లింల ఆస్తులను మత ఆస్తుల జోలికి ప్రభుత్వం వెళ్లకూడదని ఆయన ఖండించారు. ఈ రోజున ముస్లింలకు జరిగినది రేపొద్దున వేరే మతాలను కూడా కేంద్రంలోని మోడీ సర్కార్ ఇబ్బందులకు గురు చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ సిలార్ దాదా, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓదుగు చైతన్య కుమారు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నల్లప్రోలు కుమారి, శామ్యూల్, సిపిఎం పార్టీ తరఫున కొడాలి శర్మ, సుబ్రహ్మణ్యం, జయరాజు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్ పర్యటన విద్యార్థులకు శాపం

సమయపాలనలోనికి అనుమతించకపోగా పరీక్ష రాయలేకపోయారని అన్నారు. పరీక్షకు హాజరు కాలేకపోవడానికి కారణమైన పవన్ కళ్యాణ్ బాధ్యత వహించి వారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ అందుబాటులో ఉంటాం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా పాలన చేస్తామని చెపుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతనలేకుండా పోయిందన్నారు. ట్రాఫిక్ ఆంక్షలతో 30 మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని , ప్రజలను పాలించే పాలకులే వారి జీవితాలు నాశనం చేసే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. సామాన్య ప్రజలు గురించి కూడా ఆలోచన చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి

సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో సీపీఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, పార్టీ సీనియర్ నాయకులునాయకులు ఉప్పలపాటి రంగయ్య, మధు, పి హుస్సేన్, మన్యం ఆంజనేయులు, మోహన్, సైదా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు తరగతులు, అడ్మిషన్లు నిలిపివేయాలి

ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటించినప్పటికీ ముందస్తు తరగతుల నేపథ్యంలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ వారిని మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు దీని మీద స్పందించి ఎవరైతే ఈ చర్యలకు పాల్పడుతున్నారో వారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు వేసవిలో చక్కగా సేద తీరాల్సిన సమయంలో ముందస్తు తరగతులు నిర్వహిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదే గనుక కొన సాగితే రానున్న రోజుల్లో ఏఐఎస్ఎఫ్ ప్రత్యక్ష ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. గుంటూరు జిల్లా అధ్యక్షుడు గండు శివ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఎవరైతే వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారో వారిపై ప్రత్యక్ష ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చెన్నూరి సాయి, పాశం చక్రి, షేక్ పండు, మద్దినేని భాను, దాసరి ఇర్మియ, పవన్, కోట్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోండి

సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్టిఆర్, కృష్ణా జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 17వ వరకు నిర్వహించే ప్రత్యేక నమోదు శిభిరాల్లో సంబంధిత కార్మికులు తప్పని సారిగా పాల్గొన్ని ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కల్పిస్తున్న ఆరోగ్య, సంక్షేమ, ఆర్థిక ప్రయోజనాలను పొందేందుకు అవకాశం ఉంటుంద న్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదులో కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులు, సలహాలు, సూచనలు, ఇతర వివరాలకు జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఉపకార్మిక కమీషనర్ సిహెచ్.ఆషారాణి, డిఆర్డిఏ పిడి నాంచారయ్య, నగరపాలక సంస్థ యుసిడి పివో వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఖాళీ ప్రదేశాల్లో చెత్తవేస్తే చర్యలు

ఫిర్యాదును స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. గ్రామంలో తడి పొడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించి గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు పెంపొందించేందుకు, స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కొడాలి రోడ్డులో ఉన్న జయలక్ష్మి స్త్రీ ఫుడ్స్ (రొయ్యల ఫ్యాక్టరీ) కు సంబంధించిన వేస్ట్ నరసంపాలెం రోడ్డు లో గల డంపింగ్ యార్డ్ కు అప్పుడప్పుడు తరలిస్తున్నారని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి పలువురు తీసుకురావడంతో వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయనతోపాటు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ వి. సత్యనారాయణ, ఏఈ కె ఎస్ ఆర్ కె ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె వి సోమేశ్వరరావు, గ్రేడ్.5 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఏ నాగ మహేష్,జూనియర్ అసిస్టెంట్ కే కళ్యాణి, కృష్ణా జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, వీఆర్వో పెంజర్ల నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం



విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): శ్రీరామనవమి సందర్భంగా సోమవారం సాయం త్రం కొత్తపేటలో శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమంలో విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, బీసీ రాష్ట్ర నాయకులు పోతిన వెంకట మహేష్, సి బిఐ స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంప్ర సాద్ బాబు పాల్గొన్నారు. రథో త్సవంలో బంక కొండలరావు బేతాళం నుంచి బృందం వారి గజకర్ణ గోకర్ణ ,టక్కు టమారి విచిత్ర వేషధారణలు , బేతాళ నృత్యాలు భక్తులను అలరించాయి. అలాగే సింహాద్రి సేవాసమితి, పోతిన దాసు సేవా కమిటీ వారు కనక తప్పెట్లను ప్రదర్శించారు. రథోత్సవం జరిగిన వీధులన్నీ జైశ్రీరామ్ నినాదాలతో మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సీతారా మస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివా సరావు (పిసి) , దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారా యణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి రాజా, శీరం వెంకటరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కమిటీ సభ్యులు పోతిన సాంబశివరావు, పోతిన వెంకట ధర్మారావు, పణుకు రమ, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు తదితర్రులు పాల్గొన్నారు.

గొల్లపూడిలో భారీ చోరీ

80 గ్రాముల బంగారం, రూ.లక్ష నగదు అపహరణ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: బాపట్ల బీచ్‌కు వెళ్లి తిరిగి వచ్చే సరిగి దొంగలు ఇల్లుగుల్ల చేశారు. ఈ ఘటన విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భవానీపురం వెంకయ్య నగర్‌కు చెందిన ఆసీఫ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 6వ తేదీన ప్రకాశం జిల్లా బాపట్ల బీచ్‌కు వెళ్లారు. తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నారు. ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగలకొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు పగలకొట్టి బీరువాలో ఉండాల్సిన సుమారు 80 గ్రాముల బంగారు అభరణాలు, 700 గ్రాముల వెండి వస్తువులు, సుమారు లక్ష నగదు అపహరించారు. బాధితుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించి, పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమేరాలు పరిశీలిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన దొంగల పనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈఘటనపై భవానీపురం పోలీసులు విచారణ చేపట్టారు.

ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : పేరిశెట్టి

విశాలాంధ్ర-పెడన: ప్రధాని నరేంద్ర మోదీ కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానా లకు నిరసనగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ పెడన నియో

జకవర్గ కార్యదర్శి పేరిశెట్టి ఉమా కాంతరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ సీపీఐ పిలుపు మేరకు 9వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని గూడూరురోడ్డు రైల్వే గేట్ సెంటర్ నుండి బంటుమిల్లి రోడ్డు, పెడన మున్సి పల్ ఆఫీస్ ఎదురుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు ప్రచార కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.వీవీ ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వర రావు, జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, సీపీఐ నాయ కులు పాల్గొంటారని ఆయన అన్నారు.

ప్రకటన

నా క్లయింటు నీలాపు గోవిందు గారి కుమారుడు నీలాపు ఆనంద్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా.

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ-1, కొత్తపేట, ఆంజనేయ వాగు, పోతిన ఆదియ్య నందు, డోర్.నెం. 9-40-7/3 కాపురస్తులు, సత్యాల పాండురంగారావు గారి కుమారుడు సత్యాల బాలమురళీకృష్ణ గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నా క్లయింటు క్రయమును పొందుటకు ఒప్పందము కుదుర్చుకొనియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని మా క్లయింటు క్రయమును పొందుటలో ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు, క్లయిములు, తనఖాలు, భాగలబ్ధ తగాయిదాలు, కోర్టు వ్యవహారములు, మరి ఏ విధమైన లావాదేవీలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా రిజిస్టర్ పోస్టు ద్వారా ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు గడువులోపు ఏ విధమైన అభ్యంతరములు రాని యెడల షెడ్యూలు ఆస్థిని నిర్వివాధమైన ఆస్థిగా భావించి నా క్లయింటు పేరున రిజిస్ట్రేషన్ పొందగలరు. గడువు దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును గాని షెడ్యూలు ఆస్థిని గాని బైండు చేయజాలవు. షెడ్యూలు: కృష్ణాజిల్లా ప్రస్తుతం యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విద్యాధరపురం (రామాలయం దగ్గర) కొట్టేటి కోటయ్య వీధిలో యున్నటి ఆస్థికి రెవెన్యూ వార్డు నెం.1, మున్సిపల్ వార్డు నెం.1, బ్లాకు నెం.4, యన్.టి.యస్. నెం. 180 మరియు 204, అసెస్‌మెంట్ నెం.122, న్యూ అసెస్‌మెంట్ నెం.292 డోరు.నెం. 1-2-25ర్లు దాఖలా చ.గ.88-0లు స్థలము అందలి రేకులషెడ్డుతో సహ గల ఆస్థికి హద్దులు: తూర్పు: కంచు నాయుడు మరియు డాక్టర్ కుమార్ గారి ఆస్థి, దక్షిణం: కర్రి దుర్గయ్య గారి ఆస్థి వెంబడి నడక దారి హద్దు, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: జాయింటు నందు.

ఇట్లు
సి.హెచ్.ఎన్. సత్యనారాయణరెడ్డి, న్యాయవాది
డోర్.నెం. 6-15-3, టైలర్ పేట, విజయవాడ-1.
సెల్: 9948084844

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా..

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఏపిఎన్‌జివో అసోసియేషన్ పనిచేస్తుందని పి.ఆర్.సి చైర్మన్ నియామకం పెండింగ్ డిఏలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.శివారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం గాంధీ నగర్‌లోని ఏపిఎన్‌జివో హోంలో జిల్లా సహా అధ్యక్షులు పి.రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా పదవీ భాధ్యతలు నిర్వహిస్తున్న ఎ. విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నేపథ్యంలో ఖాళీ అయిన జిల్లా అధ్యక్ష పదవికి ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా భాధ్య తలు నిర్వహిస్తున్న డి. సత్యానారాయణ రెడ్డిని జిల్లా అధ్యక్షులు గాను సహాధ్యక్షులు గా వి.వి .ప్రసాద్ కార్యదర్శిగా పి.రమేషలను కార్యవర్గం కో-ఆప్షన్ పద్ధతి లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖకు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర సంఘ పక్షాణ ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇటీవల సీఎం, ఆర్థిక శాఖ మంత్రి, ప్రధాన కార్యదర్శిని కలిసి ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని కోరామన్నారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం రూ.6,300 కోట్లు విడుదల చేసి ఉద్యోగుల బకాయిలను చెల్లించడం జరిగిందన్నారు. కో ఆప్షన్ ఎన్నికకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.జగదీశ్వర రావు పర్యవేక్షులుగా సహాధ్యక్షులు నాగూర్ షరీఫ్ లు వ్యవహరించారు. అనంతరం నూతన అధక్ష్యులుగా ఎన్నికైన డి. సత్యానారాయణ రెడ్డిని సహాధ్యక్షులు వి.వి.ప్రసాద్ కార్యదర్శి పి. రమేష్ లను పలువురు ఘనంగా సన్మానించి. అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో ఎపి ఎన్ జి ఒ రాష్ట్ర కోశాధికారి రంగారావు గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు సిటీ అధ్యక్షులు ఎస్.సూర్యం కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సురేష్ నాయుడు పశ్చిమ కృష్ణా కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, వి. నాగార్జున, యం. రాజుబాబు, జి. రామకృష్ణ, ఆర్. శ్రీనివాసరావు, యం. గోపాలకృష్ణ, బి.వి. రమణ, సిహెచ్ దిలీప్ కుమార్, డి. విశ్వనాథ్, వై రవి, కె. శివలీలా నగర కార్యవర్గ సభ్యులు సివిఆర్ ప్రసాద్, ఎస్‌కె. నజీర్‌హుదీన్, డిఎస్ఎన్ శ్రీనివాస్, ఉద్యోగు సంఘ నాయకులు పాల్గొన్నారు.

దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి

విశాలాంధ్ర-విజయవాడ: దూరదర్శన్ కేంద్రం విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. షఫి మహమ్మద్ 2009 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఆయన 2024 నవంబర్ నుంచి ప్రాంతీయ వార్తా విభాగంలో సహాయ సంచాలకుడిగా పధవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో షఫి మహమ్మద్ ఒడిషా, తెలంగాణ, ఆంధ్ర, అండమాన్ నికోబర్ పోర్టుబ్లయిర్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు విభాగాల్లో పనిచేశారు. ఆయన క్షేత్ర ప్రచార విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణిలతో పలు పధవుల్లో పని చేశారు. ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వంచే వెలువడుతున్న యోజన అభివృద్ధి మాసపత్రికకు సంపదకుడిగా, డిఒపిటి ప్రాంతీయ సంక్షేమ అధికారిగా పలు విధులు నిర్వహించారు. దూరదర్శన్ వార్తా విభాగాన్ని మరింతగా మెరుగ్గా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వ పథకాలను దూరదర్శన్ ద్వారా ప్రజల్లో తీసుకొని వెళ్లడానికి కృషి చేస్తానని షఫి మహమ్మద్ తెలిపారు.

రామచంద్ర జోషి, పెద్దు వెంకటరత్నంలకు నార్ల పరామర్శ

విశాలాంధ్ర-గన్నవరం : కంటి ఆపరేషన్ చేసుకున్న సీపీఐ పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, ఎస్టీయూ మాజీ అధ్యక్షులు పెద్ద వెంకట రత్నంలకు సీపీఐ జిల్లా తాత్కాలిక కార్యదర్శి నార్ల వెంకటేశ్వర రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

నందివాడ వద్ద ఆటో బోల్తా

ఒకరి మృతి.. 10 మందికి గాయాలు

విశాలాంధ్ర-గుడివాడ : నందివాడ మండలంలో ఆటో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరి వ్యక్తి మృతి చెందగా, 10 మందికి గాయాలైన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు వివారాల ప్రకారం గుడివాడలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో వంట పని ముగించుకొని ఆరిపిరాల గ్రామం తిరిగి వెళుతుండగా పుట్టగుంట్ట గ్రామం వద్ద రోడ్డుపై అడ్డుగా వస్తున్న గేదెను తప్పించే క్రమంలో అటో అదుపుతప్పి బోల్తా కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో కోసం వెంకటేశ్వరరావు (35) ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మిగిల క్షతగాత్రులను 108 వాహనం ద్వారా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించక చికిత్సలు అందించిన వైద్యులు, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించినట్లు తెలిపారు. నందివాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

రైల్ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక గుడివాడ రైల్వే స్టేషన్ నుండి - మోటూరు రైల్వేగేట్ సమీపంలో గుర్తు తెలియాని వ్యక్తిని గుర్తు తెలియని రైల్ ఢీకోని మృతి చెందనట్లు రైల్వే ఎస్.ఐ ఎం.షరీఫ్ సోమవారం తెలిపారు. గుర్తు తెలియాని వ్యక్తి వయసు సుమారు 25-35స॥ ఉంటుందని, గుర్తు తెలియని రైలు ఢీ కోని బలమైన గాయములు అయి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని తెలిపారు.

డాట్ నెట్ నిర్వాహకులు రాజేషుకు పితృవియోగం

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల డాట్ నెట్ నిర్వాహకులు, రచయిత అయిన వేమూరి రాజేష్ (దుబాయ్) తండ్రివేమూరి రామచంద్ర రావు (బంగారం) సోమవారం మధ్యాహ్నం మృతిచెందాడు. కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. కుమారుడు వేమూరి రాజేష్ రేపు దుబాయ్ నుండి ఘంటసాల వస్తున్నారు. అంతిమయాత్ర మంగళవారం మధ్యాహ్నం వారి స్వగృహం నుండి జరుగుతుందని తెలిపారు.

ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా సోమవారం బూచవారం పీహెచ్‌సీ లో రోగులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వేసవి లో తీసుకోవలసిన జాగ్రత్తలు, డెలివరీలు, టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. అనిల్ కుమార్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,బుచవరం సిబ్బంది పాల్గొన్నారు.

ఓల్గా అర్చరీ అకాడమీ అభివృద్ధి చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు

చెరుకూరి నిరాహార దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర-విజయవాడ: అంతర్జాతీయ ప్రమాణాలతో చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీని అభివృద్ధి చేస్తామని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబుఇచ్చిన హామీలు అమలు చేయడంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పూర్తిగా విఫలం చెందారని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మండిపడ్డారు. సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు కాకపోడంతో సంబంధిత అధికారుల తీరును నిరసిస్తూ చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ ప్రెసిడెంట్, చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ అకాడమీలో ప్రాంగణలో సోమవారం నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. ఈ దీక్షకు జి కోటేశ్వరరావు సంఘీభావం తెలియజేసి మాట్లాడుతూ దేవుడు వరం ఇచ్చినా పూజారి ఆచరించక పోవడం బాధాకరమని 2015, 2018 సంవత్సరాల కాలంలో నాటి సీఎం చంద్రబాబు ఓల్గా ఆర్చరీ అకాడమీకి అంతర్జాతీయ ప్రమాణాలతో వసతులు కల్పించి, శిక్షకులకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా వేతనాలు,వసతులు కల్పించమని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకమన్నారు. కోచ్‌గా ఉన్న సత్యనారాయణకి సొంత ఇంటి నిర్మాణం చేయించి, గౌరవంగా జీవించేందుకు తగిన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ సీఎం మాటకు విలువలేకుండా చేశారని దుయ్యబట్టారు.ఆదేశాలను బేఖాతరు చేస్తూ కాలయాపన చేయడం వెనుక ఉన్న కారణాలను వెంటనే తెలియజేయాలని కోరారు. అకాడమీ అభివృద్ధి పనులు అమలు చేసేందుకు శ్యాప్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలియజేసిన వారిలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాయికుమార్ తదితరులు ఉన్నారు.

మణిప్రభాకరరావు మృతదేహం మెడికల్ కళాశాలకు

మణిప్రభాకర్‌రావు మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు పంపుతున్న కుటుంబ సభ్యులు, సన్నిహితులు, పూర్వవిద్యార్థులు, అంతిమయాత్ర

విశాలాంధ్ర-చల్లపల్లి : తీవ్రమైన గుండెపోటుతో మృతిచెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు మాస్టారి భౌతికకాయాన్ని చిన అవుటుపల్లి మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు దానంచేశారు. మరణించిన తర్వాత సైతం తాను పదిమందికీ ఉపయోగపడలనే కోరికను ఆయన జీవించి ఉండగానే సన్నిహితుల వద్ద ప్రస్తావిస్తూ ఉండేవారు. ఈ నేపథ్యంలో ఆయన కోరికపై భౌతికకాయాన్ని చినఅవుటుపల్లి మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు అప్పగించారు. నేత్రదానం చేయగా, ఎల్ విప్రసాద్ ఆసుపత్రి వైద్యులు వచ్చి కార్నియాలు సేకరించారు. తన ఉపాధ్యాయ జీవితంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దటంతోపాటు మరికొందరిని ఉన్నత చదువులు చదివించి సొంత బిడ్డల్లా చూసుకున్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మణిప్రభాకరరావు మాస్టారు ఎంతగానో కృషిచేశారు. మణిప్రభాకరరావు భౌతికకాయాన్ని వివిధ రంగాల ప్రముకులు, ప్రజలు, పూర్వవిద్యార్థులు పెద్దఎత్తున సందర్శించి నివాళులు అర్పించారు. సంతాపసభలో ఏపీ సచివాలయ న్యాయశాఖ అధికారి వెలగలపల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ కుంభా రత్నగిరి, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, దాసి సీతారామరాజు తదితరులు పాల్గొని మణిప్రభాకరరావు సేవలను కొనియాడారు. వైద్య కళాశాల వాహనంలో భౌతికకాయాన్ని తీసుకువెళ్లగా, వక్కలగడ్డ నుంచీ వీడ్కోలు యాత్ర సాగింది. వక్కలగడ్డ, చిట్టూర్పు గ్రామాల్లో అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ మణిప్రభాకరరావుకు వీడ్కోలు పలికారు. చిట్టూర్పు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు మాస్టారి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని మాచవరం సబ్‌స్టేషన్‌లో వివిధ ప్రదేశాలలో విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా మంగళ వారం ఉదయం ఉదయం 8నుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ బి వెంకట్రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాచవరం బిఆర్‌టీఎస్ రోడ్, కాన్సర్ హాస్పిటల్ ఏరియా, ఏలూరు రోడ్, కాటూరివారి వీధి, దానయ్య వీధి, పోతినేని వారి వీధి, అక్కులతాతయ్య వీధి, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మాచవరం రైవస్ కాలువ కట్ట ఏరియా, పడవలరేవు, బిఆర్‌టీయస్ రోడ్ నుండి మాచవరం ఆంజనేయ స్వామి గుడి మధ్య ఉన్న ఏలూరు రోడ్ వైపు ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడును. కుటుంబరావు వీధి, బుల్లెమ్మ వీధి, నార్ల వారి వీధులలో 9:30 నుండి 10:30 మధ్య మాత్రమే ఆపబడును. ఈ ప్రాంతాల లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరుతున్నాను.

వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం : రాజశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ: వ్యవసాయ రంగంలో అత్యధికమైన దిగుబడులు సాధించేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెస్తున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ తెలిపారు. బుధవారం వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార, యాజమాన్య వ్యవస్థ 2.0ను ఆయన ప్రారంభించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయంలో స్థూల విలువ జోడింపు తగ్గ పంట ప్రణాళికలను రూపొందించే దిశగా వ్యవసాయ శాఖ అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కింద సమాచారాన్ని అందించే యాప్ ను రూపొందిస్తున్నాం రైతులకు మరింత త్వరితగా సులువుగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు, ఉద్యాన డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు ,ఉద్యోగులు ,వ్యవసాయ పారిశ్రామిక వేత్తలకు సమాచారాన్ని అందించటంలో ఈ డిజిటల్ సమాచార వ్యవస్థ కేంద్రీకృత సమగ్ర వ్యవసాయ సమాచార వేదిక గా ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోవు రోజులలో వ్యవసాయ రంగంలో దిగుబడులు ఆదాయం పెంచి సుస్థిర వ్యవసాయం సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అభిలాష మేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అయినటువంటి కృత్రిమ మేధ,డీప్ టెక్ సాంకేతిక పరిజ్ఞానం లోని ఉపగ్రహ చిత్రాలు, మెషీన్ లెర్నింగ్,వివిధ క్షేత్ర స్థాయి శాస్త్ర సాంకేతిక నమూనాలు ,వాతావరణ సంబంధిత సమాచారం మొదలగు విషయాలను క్రోడీకరించి ,ఆ సమాచారాన్ని , కావాల్సిన వారికి అందించటం ద్వారా వ్యవసాయంలో డిజిటల్ సమాచార లభ్యత నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని తెలిపారు.

ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘం కేసులో హైకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘం (ఏ.ఈ. ఎల్.సి) గుంటూరు సంఘంలో నెలకొన్న అనుస్థితిపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన అదేశాలను స్వాగతిస్తున్నామని ఏ.ఈ.ఎల్.సి ట్రెజరర్ డాక్టర్ లుంజల లాజరస్ తెలిపారు సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఏ.ఈ.ఎల్.సి సంఘంలో అనుస్థితికి ఈనెల 3న హైకోర్టు తుది తీర్పును ఇచ్చిందన్నారు. 2021లో వేసిన రెండు కేసులలో ఆ సమయంలో కార్యాలయంలో ఏ ఈ ఎల్ సి ఉన్నవారిని తాత్కాలికంగా కొనసాగిస్తూ ఎటువంటి పాలసీ డిసిషన్ నిర్ణయములు చేయకూడదు అని వారిని ఆంక్షలతో కూడిన ఆర్డరు ఇచ్చారన్నారుఅయితే దానిపై తాను హైకోర్టులో చాలెంజ్ చేశానన్నారు. ఈనెల 3న తుది తీర్పు ఇచ్చిందని, దాని ప్రకారం భాగంగా ఏ.ఈ.ఎల్.సి అడ్మినిస్ట్రేషన్,ఎలక్షన్స్ జరిగించుటకు హిస్ లార్డ్ షిప్ హెూనేరేబుల్ మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జోసఫ్ కురియన్‌కు బాధ్యతలను అప్పగించారన్నారు. ఈ తీర్పుపై ఏఈఎల్‌సి సంఘం అన్నీ హర్షం వ్యక్తం చేస్తూ తీర్పును స్వాగతిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రెవ.గోవాడ రాబర్ట్ సునీల్,తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SUNEETHA BANDI, (Old Name) W/o RAMESH BABU NARRAMNENI,** resident of D.No. 1-93, OC Colony, Moguluru Kanchikacharla, NTR District-521180, A.P. I have changed my name as **SUNEETHA NARRAMNENI (New Name) W/o RAMESH BABU NARRAMNENI** Hereafter, my Name is known as **SUNEETHA NARRAMNENI (New Name) W/o RAMESH BABU NARRAMNENI** for all purposes.

'మీకోసం'లోనే సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : అర్జీదారుల సమస్యలు ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొత్తం 181 అర్జీలను స్వీకరించారు. ఇప్పటి వరకు 20,390 అర్జీలు అందగా 18,384 అర్జీలను పరిష్కరించినట్లు , 2006 అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయని, పెండింగ్లో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ మరియు జిల్లా అధికారులు డిఆర్ఓ చంద్రశేఖర రావు, కెఆర్ఆర్ సిఎస్ డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి, మెప్మా పిడి సాయిబాబు కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ పెడన పట్టణం పదో వార్డు కట్లపల్లి రోడ్డులో నివసిస్తున్న నారగం ప్రమీలరాణి తన భర్త ఆదినారాయణ గత సంవత్సరం ఏప్రిల్ 23 న మరణించారని, మరణ ధృవీకరణ పత్రం కోసం అడిగినపుడు ఎన్నికల కోడ్ ఉందని, తర్వాత ఇచ్చారని, తనకు వితంతు పిచను మంజూరు చేయాలని అడిగితే నవంబర్ నెల 1వ తేదీ నుంచి చనిపోయినవారి భార్యలకు మాత్రమే వితంతు పిఛను రాయమని జీఓ వచ్చిందని తనకు పించను ఇవ్వడానికి వీలు లేదని చెబుతున్నారని, వితంతు పింఛను మంజూరు చేయవలసినదిగా కోరుతూ అర్జీ అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ కన్నమనాయుడు, డీఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్‌ల అండ్ బి ఈఈలు, నటరాజు, లోకేష్, డిఎంహెచ్ఓ డా. శర్మిష్ట, ఐసిడిఎస్‌పిడి ఎంఎన్. వాణి, డిసిఓ అరుణ, గృహనిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకట్రావు, దేవాదాయ శాఖ అధికారి సాంబశివరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు లాప్‌టాప్‌ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరు డీకె. బాలాజీ వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే లాప్‌టాప్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివ్యాంగులను కోరారు. లాప్‌టాప్ లు పొందిన వారిలో కనుపర్తిపూడి రోహిత్, కాగిత విష్ణు సాయి, సింధు నాగబాబు, నొతక్కి కృష్ణకుమారి, జరుగు సుమతి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత లాప్‌టాప్ లను సద్వినియోగం చేసుకుని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పాల్గొన్నారు.

ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని మొవ్వ, నిడుమోలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సోమవారం "ప్రపంచ ఆరోగ్య దినోత్సవ" వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగానే మొవ్వ పి.హెచ్.సి.లో "ఆరోగ్యకరమైన ప్రారంభం-ఆశాజనకమైన భవిష్యత్తు"అనే నినాదాలతో/ప్రదర్శన నిర్వహించారు వైద్యాధికారి డాక్టర్ ఎం వేద రాజ్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఎం భగవాన్, సి.హెచ్.ఓ. డి శంకర్రావు, పీ.హెచ్.ఎన్ డి. శ్రీలక్ష్మి, సూపర్వైజర్స్ బి విజయ కుమార్, విజయ కుమారి, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు

జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర -కూచిపూడి : రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రథమ స్థానంలో ఉండే కృష్ణా జిల్లా లోని మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ (ఇంచార్జ్) డి సుధాకర్ రావు తెలిపారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని దేవరకోట, ఘంటసాల, తెలుగురావుపాలెం, ఘంటసాలపాలెం, కొడాలి, చిటుర్పు, వేములపల్లి గ్రామాలలో నేటి నుంచి 10 వ తారీకు వరకు ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు..

బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన వ్యక్తిగత బ్యాంకు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యలమర్రు శాఖ, భూషణగూళ్ళ శాఖ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పెదపారుపూడి శాఖ, పరిధిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ ధ్రువపత్రాలను సోమవారం పరిశీలించినట్లు ఎంపీడీవో టీ. సీతా మహాలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా బ్యాంకు పరిధిలో యలమర్రు, చినపారుపూడి, అప్పికట్ల, జువ్వనపూడి, పెదపారుపూడి, మహేశ్వరపురం, భూషణగూళ్ళ, గురువిందగుంట, జమీదింటకుర్రు, ఈదుల మద్దాలి గ్రామాల నుండి 170 మందిని ఇంటర్వ్యూ చేసినట్లు ఎంపీడీవో వివరించారు.

విద్యార్థులకు ఆర్థిక వితరణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: పెనుమత్సకి చెందిన చెరుకూరి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య బేబి సరోజినీ విద్యార్థినికి ఎస్ఐ బి.శ్రీనుతో రూ.25వేలు ఆర్థిక సాయం ఇచ్చారు. గ్రామానికి చెందిన చిలకపాటి నాగార్జున సంతానం తులసి ప్రియ,మణికంఠ లకు రూ.ఇరవై ఐదు వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ రాము, చింతమనేని రాంబాబుపాల్గొన్నారు.

చిమ్మచీకట్లలలో జాతీయ రహదారి

విశాలాంధ్ర-పమిడిముక్కల: విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారిపై ఉయ్యూరు నుంచి పామర్రు వరకు సర్వీసు రోడ్లు సరిగా లేక వంతెనలు పై విద్యుత్ దీపాలు వెలగక ప్రమాదాలలో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోయినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సోమవారం దీనిపై సామాజిక కార్యకర్త జంపానా శ్రీనివాస్ గౌడ్ప్రజావేదికలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఉయ్యూరు నుండి పామర్రు వరకు సర్వీసు రోడ్లు విద్యుత్ లైట్లు మరమ్మతులు చేయించాలని ఎన్ హేచ్ ప్రాజెక్టు డైరెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని జంపానా శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు లో పేర్కొన్నారు.

దేవరకోటలో మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం దేవరకోట గ్రామం లో మట్టి నమునాల సేకరణ, భుసార పరిక్షల ముక్య ఉద్దేశం పై సాముహిక చర్చ నైపుణ్య ప్రదర్శనలు నిర్వహించారు. సమన్వయకర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ మట్టి నమూన సేకరణ, మట్టి పరిక్షల వలన ఉపయోగం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకం గురించి వివరించారు. శాస్త్రవేత్తలు డా. కే.రేవతి, రైతులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా సీతారాముని కళ్యాణం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలంలో సీతారాముని వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరుపుకున్నారు. వేడుకల్లో భక్తులు సీతారాముని రామసీత దేవత మూర్తులను దర్శించుకున్నారు గన్నవరంలో పట్టణంలో గౌడ్ పేట రామాలయం యాదవుల పేట రామాలయం రజకుల రామాలయం చౌదరిపేట రామాలయం లో కళ్యాణ మహోత్సవం జరుపుకున్నారు. రజక రామాలయంలో కల్యాణంలో రెండు జంటలు పాల్గొని కళ్యాణం చేశారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : రావి

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని వెనిగండ్ల రామకృష్ణ, జగన్‌మోహనరావులతో కలిసి రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధికి దూరమైన గ్రామాల్లో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దిట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, మండల అధ్యక్షుడు సన్యాసిరావు, నాయకులు సింగరాల రాధాకృష్ణ, యేసుపాదం, ప్రదీప్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్.ఏ-2 పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 17 వరకు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి 9వతరగతివరకునిర్వహించే సమ్మేటివ్ అసెస్మెంట్-2 (ఎస్ఏ-2) పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యా. మొవ్వ మండలంలో గల 70ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈ పరీక్షల్లో 4750 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు కాగాఏప్రిల్ 17 తో పరీక్షలు పూర్తి చేసి 19కి మూల్యాంకనం నిర్వహించాలని 21వ తేదీకి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి 23వ తేదీకి తీసుకొని ప్రమోషన్ లిస్టులు అందజేయాలని విద్యాశాఖ ఆదేశాలు ఇచ్చింది.

దోనేపూడి దంపతులకు రెడ్ క్రాస్ సొసైటీ సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య సుధారాణి దంపతులను సోమవారం మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ తరపున సత్కరిం చారు. మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీఅధ్యక్షులైన తహసిల్దార్ కే మస్తాన్ శాలువాలతో పూలదండలతో సత్కరించగా,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు అభినందించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జొన్నలగడ్డ హనుమకుమార్, టి.ముక్తేశ్వర రావు, పావులూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని రాజధాని ప్రాంతంలో రాబోయే అవకాశాలను అందిపుచ్చుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సూచించారు విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీలో ఫైనలియర్ స్టూడెంట్స్‌కి సోమవారం ఏర్పాటు చేసిన నావిగేట్ ది కెరియర్ ఆఫ్టర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్‌కి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో చదువుకునే యువతీ యువకులు ఉద్యోగాల కోసం, వ్యాపారాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనల్లో 20 ఏళ్ల ముందువుంటారు. దానికి ఉదాహరణ హైదరాబాద్ లో ఐటి విప్లవం అన్నారు. రాబోయే కాలంలో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవం రానుంది. సీఎం చంద్రబాబు నాయుడు అమరావతి లో క్వాంటమ్ కంప్యూటింగ్ ను అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ చదివిన వాళ్లకే కాదు, డిగ్రీ చదివిన వాళ్లకు కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఐదు నెలల్లో ఈ ప్రాంతంలో లైట్ ఇండస్ట్రీయల్ ఏరియా అభివృద్ధి చేయటం జరుగుతుందని యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ఈ ఇండస్ట్రీల్ ఏరియాను ఉపయోగించుకోవాలని సూచించారు. ఎలీప్ ద్వారా హైదరాబాద్ లేడీ ఎంటర్ ప్రెన్యూర్స్ ఏ విదంగా అబివృద్ధి చేందారో అదే విధంగా విజయవాడలో మహిళ పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందాలనేది తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జెస్సింతా క్వాడ్రాస్, మార్పు ట్రస్ట్ చైర్మన్ సూజీ, కెరియర్ కౌన్సిలర్ సంపత్ తాజ్ మణి, కోమండూరి శేషసాయి రామ్ కౌశిక్, చార్టెడ్ ఎకౌంటెంట్ పర్వేజ్, ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఎన్టీజిల్లా ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనంపై అవగాహన

విశాలాంధ్ర-దుగ్గిరాల : ప్రాథమిక వైద్య కేంద్రం వద్ద సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గుంటూరు వారి ఆదేశాల మేరకు దుగ్గిరాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి వైద్యులు డాక్టర్ ఇజాజ్ అబ్దుల్ రెహమాన్ ఆరోగ్యక రమైన జీవితం వలన వచ్చే లాభాలు, జీవన విధానం ఎలా ఉండాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సమాజ ఆరోగ్య అధికారి జానమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బారావు, సూపర్వైజర్ లలిత కుమారి, శ్రీనివాసరావు, విజయ్ పాల్గొన్నారు

ట్రాఫిక్ పోలీసులకు వస్తువులు అందజేత

విశాలాంధ్ర-తెనాలి : 2వ పట్టణ పోలీస్ స్టేషన్లో జైభీమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఫెడరేష న్ వ్యవస్థాపక అధ్య క్షులు కొలవరపు దేవానంద్ ట్రాఫిక్ విభాగంలో పనిచేసే ఉద్యోగులకు వేసవికాలం ఎండను తట్టుకునేం దుకు వారికి ఒక టోపి, చలువ కళ్లద్దాలు, న్యాప్కిన్స్, వాటర్ బాటిల్స్ బహూకరించారు. ముఖ్య అతిథులుగా సీఐ శ్రీరాములు నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ మైలా బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ పోలీసు వారు ఎండలో డ్యూటీ చేస్తూ అలసిపోతున్నా రని, వారికి మేమిచ్చే ఈ చిరుకానుక ఎండ వేడి నుండి కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు సుద్దపల్లి కనకరాజు, రామారావు, బాబు నాయక్, శివ, నాగరాజు, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కళాక్షేత్రంలో రుణ మేళా

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెనాలి రామకృష్ణ కళాక్షేత్రంలో బి.సి., కాపు, ఈడ బ్ల్యూఎస్ రుణమేళా కార్యక్రమం జరిగింది. మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి.శేషన్న పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందా లన్నారు. దరఖాస్తుదారుల నుంచి అప్లికేషన్లు స్వీకరిం చారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ, మున్సిపల్ డిప్యూటి ఇంజనీర్ సుబ్బారావు, వివిధ బ్యాంకు మేనేజర్లు, ఆర్పిలు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండలో సోమవారం గాలివాన బీభత్సాన్ని సృష్టించింది. గంటకు పైగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. చెట్లు, హోర్డింగులు, రేకులు, పూరిల్లు పైకప్పులు లేచిపోయాయి. విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపైకి భారీగా వరద నీరు చేరింది. పల్లపు ప్రాంతాలు జలమయంగా మారాయి. పొలాలపై నీరు చేరింది. గాలి వాన బీభత్సానికి ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

పాపి రెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, న్యాయవాది, అభ్యుదయవాది, రచయిత మోదుగుల పాపి రెడ్డి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. పాపి రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారి కుమారుడైన మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డికి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ప్రారంభించిన లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాస రావు, జొన్నాదుల సాయికుమార్ నూత నంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛ నంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న ఆయనకు కూటమి నేతలు ఘనస్వాగతం పలి కారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య మనవడు జొన్నా దుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: ఈనెల 20, 21 తేదీల్లో ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభలు ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో జరగనున్నాయని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య తెలిపారు. మహాసభలను జయ ప్రదం చేయాలని కోరుతూ సోమవారం తాడేపల్లి లోని చిట్యాల ఐలమ్మ కళ్యాణమండపంలో కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది రజక వృత్తిదారులు ఉన్నారని పేర్కొన్నారు. నేటికీ గ్రామంలో రజకులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. రజక కార్పొరేషన్ సంక్షేమ బోర్డు ద్వారా నిధులు విడుదల చేసి వృత్తిదారుల అభి వృద్ధికి తోడ్పడా లని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 200 లోపు యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదరణ రెండు కింద వృత్తి పరికరాలు అందజేయాలని కోరారు. మహాసభలు సందర్భంగా ఈనెల 20వ తేదీ కొండపల్లి పోస్ట్ ఆఫీస్ నుండి ప్రదర్శన ఉంటుందని చెప్పారు. అనంతరం విటిపిఎస్బి కాలనీ గ్రౌండ్లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సభలో అనేక మంది ప్రముఖులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. రాష్ట్ర కోశాధికారి పల్లభాపురం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, నాయకులు పి శ్రీనివాసరావు, కే యానాది రావు, నరసింహారావు, ఏం బాబురావు, ఎం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య సంస్థల్లో దోపిడీని అరికట్టాలి: మేడా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య, వైద్య సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఖచ్చితమైన సెలవులు, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి 12 నెలల జీతం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సామాన్యులను, నిరుపేదలను విద్య, వైద్యం పేరుతో దారుణాతి దారుణంగా దోచుకుంటున్నారని, సంబంధిత యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ విద్య, వైద్య మాఫియాను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. చదువు ఆర్థిక భారం అనే కుట్రపూరిత సంకేతాలతో సామాన్యులను భయపెడుతున్నారని, వైద్యం అందని ద్రాక్ష అనే భావాన్ని ప్రజల్లో వ్యక్తపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రభుత్వ విద్య, వైద్యం పేరుకు మాత్రమే నిర్వహిస్తున్నారని, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఫలితం లేకున్నా ప్రభుత్వం విద్య, వైద్యాన్ని కంటి తుడుపు చర్యలే నిర్వహించక తప్పటం లేదన్నారు. సామాన్యులకు, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందక నిరంతరం అనారోగ్యంతోనే జీవిస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. నాణ్యమైన విద్య అందక పోటీ ప్రపంచంతో మెజార్టీ ప్రజలు ముందుకు సాగలేకపోతున్నారని, అతి కష్టంతో డిగ్రీలు చదివినా ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలతో పోటీ పడలేక చాలీచాలని జీతాలతో రోజువారీ కూలీలుగా బ్రతికేస్తున్నారని, అత్యధిక శాతం ప్రజలు భారతదేశంలో రాజకీయ ఓటు కూలీలుగానే పాలకుల కుట్రలకు బలైపోతున్నారన్నారు.

రాజధాని కార్మికుల పోరాటానికి సంఘీభావం

విశాలాంధ్ర-తాడేపల్లి : నెలల తరబడి తమకు రావలసిన బకాయిల కోసం రాజధాని పారిశుధ్య కార్మికులు చేస్తున్న ఆందోళనకు తాడేపల్లి పారిశుధ్య కార్మికులు సంఘీభావం ప్రకటించారు. ఆ మేరకు సోమవారం తాడేపల్లి కృష్ణుడు గుడి వద్ద నిరసన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు ఇప్పటివరకు పెండింగ్ ఉన్న రెండు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూనెలు, సబ్బులు, గ్లౌజులు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బురగా వెంకటేశ్వర్లు, కామాక్షి, సతీష్, ఈశ్వరమ్మ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా ఈదురు గాలులు

విశాలాంధ్ర-తుళ్లూరు: మండల పరిధిలో సోమవారం సాయంత్రం భారీగా ఈదురు గాలులు వీచాయి. ఉరుములు మెరుపులతో చిరుజల్లులు కురిసాయి. పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు వైర్లు తెగిపోయినట్టు సమాచారం. వాహనదారులు భారీ గాలులకు ఇబ్బందులు పడ్డారు. వాతావరణం చల్లబడటంతో ప్రజలు సేద తీరారు.

పాపిరెడ్డి చిరస్మరణీయులు: లక్ష్మణరెడ్డి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మోదుగుల పాపిరెడ్డి ప్రముఖ సోషలిస్ట్ నాయకులుగా, న్యాయవాదిగా, తెలుగు భాషోద్యమ నేతగా, విద్యా ప్రథాతగా, సేవాతత్పరులుగా, బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల హృదయాలలో చిరస్మరణీయులుగా నిలిచారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. సోమవారం గుంటూరులోని వారి స్వగృహంలో మోదుగుల పాపిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుమారులు మోదుగుల వాసుదేవరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అల్లుడు ఆళ్ల అయోధ్య రామి రెడ్డిలను కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. 1970వ దశాబ్దంలో సోషలిస్ట్ ఉద్యమ నేతగా, ఎమర్జెన్సీని వ్యతిరేకించి జైలు జీవితం గడిపారని, న్యాయవాదిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవిరళ కృషి చేశారని ప్రశంసించారు. తెలుగు భాషోద్యమ నేతగా, అధికార భాషా సంఘం సభ్యు నిగా, మాతృ భాషాభివృద్ధికి ఉన్నతంగా కృషి చేసిన మహనీయులు మోదుగుల పాపిరెడ్డి ప్రజల హృదయాలలో చిర స్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

పంచాంగ ఆవిష్కరణ మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూ రు సిటీ: శ్రీ విశ్వకర్మ పీఠం వారి శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశ్య కర్మణ సనాతన వైదిక పంచాంగ ఆవిష్కరణ మహోత్సవం స్థానిక సీతారామ్ నగర్ వికాస తరంగిణి సేవా భవనం నందు ఆవిష్కరిం చడమైనది. బ్రహ్మశ్రీ యేదిద వీరబ్రహ్మాచార్యులు పంచాంగకర్తగా వైశ్య కర్మణ సనాతన వైదిక పంచాంగానికి రూపాన్ని ప్రాణ ప్రతిష్ఠ చేయగా, పంచాగాన్ని స్వాత్మరామ గురూజీ కుండలిని సిద్ధ మహాయోగ పీఠం(రావెల) వారి చేతుల మీదగా ఆవిష్కరించడమైనది. పంచాంగం విధివిధానాలను శ్రీ విశ్వకర్మ పీఠం గురూజీ యోగి మహేశ్వరానంద గురూజీ తెలియజేశారు. ఆవిష్కరణ మహోత్సవము నకు అత్తలూరి సంతోష్ కుమార్ గురూజీ, రవి గురూజీ భద్రాచలం తాంత్రిక పీఠం, కాలభైరవ పీఠం శ్రీరాం గురూజీ, సీబీఐ క్రైమ్ డీఎస్పీ గోలి లక్ష్మయ్య, జంపని నాగేశ్వరరావు, ఏపీ స్వర్ణకార సంఘం కార్యదర్శి టీవీ రమణ, భజరంగ దళ్ రామకృష్ణ, నందవీర ప్రసాద్, రాధాకృష్ణ, దేశీయ విశ్వబ్రాహ్మణ సంఘం సుధాకర్, కె.రావణ బ్రహ్మ, వి.హనుమంతరావు, మయబ్రహ్మాచారి, బ్రహ్మముడి కోటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

సీతానగరంలో హత్య

విశాలాంధ్ర-తాడేపల్లి: పట్టణం లోని సీతానగరం, రైలు బ్రిడ్జి సమీపంలో ఇట్టా వర్ధన్ (22) దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో జరిగిన ఈ హత్య స్థానికంగా కలకలం రేపింది. మృతుడు వర్ధన్తో పాటు తొత్తుక భరత్ తదితరులు ఇటీవల ఉత్తర్ ప్రదేశ్లో జరిగిన కుంభమేళాకు వెళ్లారు. అక్కడ మాట మాట పెరిగి భరత్ను వర్ధన్ కొట్టాడు. దీన్ని మనసులో పెట్టుకొని భరత్ వర్ధన్ ఇంట్లోకి వెళ్లి విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. పెద్దగా కేకలు వేయటంతో స్థానికులు పొగై వెంటనే విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతుడి వంటిపై నాలుగు కత్తి పోట్లు ఉన్నట్లు తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ రాజు తెలిపారు. మృతుడి అక్క రుద్రవీణ ఫిర్యాదు మేరకు మర్డర్ కేసుగా నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, నిందితుని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు సీఐ కళ్యాణ్ రాజు తెలిపారు.

ప్రవీణ్ దోషులను శిక్షించాలి

విశాలాంధ్ర-తాడికొండ : క్రైస్తవ మత బోధకుడు పగడాల ప్రవీణ్ మృతికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని తాడికొండ మండలం పాస్టర్స్ ఫెలోషిప్, బహుజన సమాజ్వాది పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యపట్టారు. బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను ఆచరిస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం అన్ని కులాలు, మతాలకు సమాన హక్కులు కల్పించిందని గుర్తుచేశారు.

క్రైస్తవ ఆస్తులకు రక్షణ కల్పించాలన్నారు. మతతత్వశక్తులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో కూరపాటి సుబ్బారావు, శృంగారపాటి బాబురావు, నాగెండ్ల యోహాను, బొబ్బిలి కోటేశ్వరరావు, ప్రసాద్, చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఫిర్యాదుల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

కలెక్టర్ పి.అరుణ్‌బాబు
హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు చెప్పారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనంజయ్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. వివిధ సమస్యలకు సంబంధించి వచ్చిన 300 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు, ప్రజా సంఘాల నేతలు ఫిర్యాదులను అందించారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, చిలకలూరిపేట రైల్వేలైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని చిలకలూరిపేట రైల్వే లైన్ సాధనకు కృషి చేయాలని కోరుతూ కలెక్టర్ శాసన సభ్యులు ప్రత్తిపాటి సమక్షంలో పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవ రాయలుకు వినతి పత్రాన్ని అందజేశారు. చిలకలూరిపేట ప్రజల చిరకాల వాంఛ రైల్వేలైన్ అని వివరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజ కవర్గ కార్యదర్శి కె.మల్లికార్జున్, నాయకులు వెంకటేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు. బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు విజ్ఞాపన పత్రం అందజేశారు. గత సంవత్సర ధరలు బాగున్నాయని అత్యధికంగా రైతులు బర్లీ పొగాకు సాగు చేశారని, అయితే ప్రస్తుతం కొనేవారు లేక రైతులు ఇబ్బం దులు పడుతున్నారని వివరించారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం, ఏఐటీ యూసీ నాయకులు నాగార్జున సాగర్ కాల్వలను పొడిగించాలని, ఇందుకు నిధులు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్య దర్శి తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయరావు తదితరులు ఉన్నారు. జగనన్న కాలనీలలో అనర్హులను గుర్తించాలని, వసతులు మెరుగు పరచాలని, కాలనీ పేరుతో ఎన్టీఆర్ కాలనీగా మార్చాలని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం వినతి పత్రం అందజేశారు. అక్రమలేవుట్‌లను గుర్తించి చర్యలు తీసుకోవాలని మల్లెల శివనాగేశ్వర రావు ఫిర్యాదు చేశారు. దేవాలయ మాన్యం ఆక్రమించారని అమీన్ సాహెబ్‌పా లెంకు చెందిన .గుర్రం ఉపేంద్ర, గుర్రం సత్యనారాయణలు ఫిర్యాదు చేశారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన తమకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని బొప్పూడికి చెందిన షేక్ అమీర్‌జాని ఫిర్యాదు చేశారు. పెంచుకున్న కొడుకే మోసం చేశాడని పట్టణానికి చెందిన నగరి లక్ష్మి ఫిర్యాదు చేసింది. పట్టణంలోని శారదా హైస్కూల్‌కు సమీపంలో ఉన్న హిందూ, క్రైస్తవ స్మశాన వాటికలను వేరు చేసి అభివృద్ధి చేయాలని కందా భాస్కరరావు కోరారు. యడ్లపాడు మండల పరిధిలో ప్రవహించే నక్కవాగును అభివృద్ధి చేయాలని యడ్లపాడు మండలం జాలాదికి చెందిన అల్లు నాగ వరప్రసాద్ కోరారు. పట్టణంలోని సీఆర్ కాలని నిషేదిక భూముల జాబితా నుంచి తొలగించాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ భవనం కోటిరెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు. వచ్చిన ఫిర్యాదు దారులకు ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు మజ్జిగ,లస్సీ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అదపా అశోక్‌కుమార్, షేక్ దరియావలి, చందు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వ సాయిలో డీఎస్సీ కోచింగ్

విశాలాంధ్ర - వినుకొండ : డీఎస్సీ కోచింగ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వినుకొండలోనే కోచింగ్ ఇవ్వనున్నారు. విశ్వ సాయి జూనియర్ కళాశాలలో ఈనెల 10నుండి డీఎస్సీ కోచింగ్‌ను ప్రారంభిస్తున్నామని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యదవల్లి శ్రీనివాస శర్మ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో ప్రత్యేకంగా కోచింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని డీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ బోధన అందిస్తారన్నారు. ఈ సందర్భంగా కోచింగ్‌కు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ గంగినేని రాఘవ, కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే డే బై డే మరియు వీక్లీ పరీక్షలు నిర్వహిస్తూ అత్యుత్తమ బోధనచేసేందుకు మెటీరియల్ సిద్ధం చేసినట్లు తెలిపారు.

కల్వర్టుపై బండలు ఏర్పాటు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఓబయ్య కాలనీలో కల్వర్టు పగిలి ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ కల్వర్టు మీద బండలు ఏర్పాటు చేశారు.

స్కూలుకు పూర్వ విద్యార్థుల సహకారం

విశాలాంధ్ర-పెదకూరపాడు: లగడపాడు ఎంపీపీ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు1982-83 కు చెందిన వారు పాఠశాలలో సామాజిక కార్యక్రమా లను చేపట్టినట్లు చల్లపల్లి సత్య తెలిపారు. సోమవారం అబ్బాస్ కి చెందిన అంకారావు భారత రక్షణ శాఖ లో దూరంగా పని చేస్తున్న కూడా తను చిన్నప్పుడు చదివిన పాఠశాల మీద అభిమానం తో ప్రస్తుతం చదువుచూ పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులు అందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు అందించారు. గతంలో పాఠశాలకు నీటి సరఫరా కోసం మోటర్ , వాటర్ ట్యాంక్, కూడా అందించారు. గ్రామం లోని పెద్దలు పూర్వ విద్యార్థులు అందరు కూడా పాఠశాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నేటి నుంచి సువార్త మహాసభలు

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లి ఏసుక్రీస్తు కృపాలయం ఆధ్వర్యంలో ఈ నెల 8, 9, 10న ఏసుక్రీస్తు రాజ్య సువార్త మహాసభలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ ఏసుదాసు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేస్ గ్రాస్పెల్ మినిస్ట్రీస్ వారి 27వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమాల్లో పలువురు అతిథులు హాజరై ప్రసంగిస్తారు.

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మృతి

విశాలాంధ్ర-వినుకొండ: ప్రముఖ ఆయుర్వేద వైద్యులు చిలకల ఆంజనేయులు (83) మృతి చెందారు. పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజలకు ఆయన అనేక సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్యం అందించారు. వృద్ధాప్య సమస్యలతో ఆదివారం రాత్రి 11 గంటలకి మృతి చెందారు. ఆయనకు పట్టణంలోని అనేకమంది ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అభిమానులు నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను మరిచిపోలేనివని ఈ సందర్భంగా కొనియాడారు. 80వ దశకంలో ఆయన వినుకొండలో అతిపెద్ద వస్త్ర విక్రయశాలను నిర్వహించారు. ఆయన జీవితమంతా వైద్య సేవలోనే గడిపారు. శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఫోను ద్వారా విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె. ఇటీవల రెండో కుమారుడు మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని వినుకొండ సీనియర్ న్యాయవాది పీజే లూకా, కాకాని నాగేశ్వరరావు దర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయా సమస్యలకు సంబంధించి 88 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా అడ్మిన్ ఎస్పీ జీవీ సంతోష్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదు లను త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

22వరకు పోషణ పక్షోత్సవాలు

విశాలాంధ్ర-ఈపూరు: చిన్నారుల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నారని సిడిపిఓ బి అరుణ తెలిపారు. పోషక ఆహారాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోషణ పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నాయని వెల్లడించారు. పక్షోత్సవాలను మంగళవారం నుండి ఈనెల 22వ తేదీ వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. మొదటి 1000 రోజుల సంరక్షణ, పోషణ ట్రాకర్ యాప్‌లో స్వయంగా ఆరోగ్య పరిస్థితి తనిఖీ గురించి లబ్ధిదారులకు అవగాహన, లోప పోషణ పిల్లల ను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఆరోగ్య పరీక్షలు , పోషకాహారం గురించి తెలియజేస్తారన్నారు.

ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి: చింతలపూడి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : రాష్ట్రంలో ఏడాదిగా ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక నెట్వర్క్ వైద్యశాలల నిర్వహణ కష్ట సాధ్యమవుతుందని...రూ 3500 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని.. ఫలితంగా ఈరోజు నుంచి అన్ని నెట్వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయినట్లు వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశంలో ఆయన కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ట్రస్టును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి ఇచ్చే ప్రయత్నాన్ని తప్పుపట్టారు. ఆరోగ్యశ్రీని ప్రైవేటీకరణ చేస్తే ఇప్పటివరకు ఉన్న బకాయిలు ఎవరు చెల్లిస్తారు, ఎప్పుడు చెల్లిస్తారు అని నిలదీశారు. గత ఐదేళ్లలో లక్షల మందికి లబ్ది చేకూర్చిన ఆరోగ్య ఆసరా పూర్తిగా ఆపేశారని, ఆసరాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు పేదలకు నిర్విరామంగా అందేలా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

ఐజాక్ కుటుంబానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వీధి కుక్క దాడిలో మృతి చెందిన బాలుడు ఐజాక్ కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీలా అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్వర్ణభారతి నగర్ శివారు ఇద్నా నగర్‌లో కుక్క దాడిలో మృతి చెందిన బాలుని తల్లిదండ్రులు రాణి, నాగరాజులను సోమవారం పరామర్శించి, రూ.5 లక్షల చెక్ అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వీధి కుక్క దాడిలో బాలుడు మృతి చెందడం బాధాకరమని, నగరంలో వీధి కుక్కల నియంత్రణకు నగరపాలక సంస్థ నుంచి ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే కమిషనర్ ప్రత్యేక బృందాల ద్వారా ఆయా ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టిస్తున్నారన్నారు. తొలుత కమిషనర్ పులి శ్రీనివాసులు బాలుని మృతదేహాన్ని పరిశీలించి, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం నుంచి భరోసాగా ఉంటామన్నారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, కౌన్సిల్ టీడీపీ ఫ్లోర్ లీడర్ కె.రవీంద్ర, స్థానిక కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, ఎస్ఎస్ సోమశేఖర్ పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జోగేశ్వరమ్మ మృతి

విశాలాంధ్ర-నరసరావుపేట: పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ గోను గుంట్ల జోగేశ్వరమ్మ ఆదివారం సాయంత్రం మరణించినట్లు ఆమె కుమారుడు గోనుగుంట్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఆమె నరసరావుపేట పురపాలక సంఘానికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి చైర్ పర్సన్‌గా 2000 నుంచి 2005 వరకు చైర్ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో మంత్రిగా ఉన్న డాక్టర్ కోడెల శివప్రసాదరావు నేతృత్వంలో నరసరావుపేట పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె మృతి కి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. వారిలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ, పురపాలక సంఘం మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కప్పలవాయి విజయ్ కుమార్ నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ చైర్మన్ కొత్తూరు కిషోర్, పల్నాడు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఊరా భాస్కర్ రావు, మాజీ కౌన్సిలర్స్ గట్టుపల్లి సత్యనారాయణ, కొత్తూరు సుబ్బారాయుడు, కొత్తూరు హనుమంతరావు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కమిటీ చైర్మన్ వనమా సాంబశివరావు, పచ్చ పులుసు సతీష్, తవ్వా శ్రీనివాసరావు ఉన్నారు.

టెండరు ప్రకటన

గుంటూరుజిల్లా, ఫిరంగిపురం(మం),అమీనాబాద్ గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన సామాన్లు సరఫరా చేయుట కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని **దీ.11-04-2025** మధ్యాహ్నం గం॥**2-30**ని॥ల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం గం॥**3-30**ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏకారణము తెలుపకయే టెండర్లు వాయిదావేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	సప్లయిచేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2025-2026 సం॥నకు P.H. సామానులు సరఫరాచేయుట	200
2.	2025-2026 సం॥నకు P.W.S సామానులు సరఫరాచేయుట	200
3.	2025-2026 సం॥నకు బోరుపంపు సామానులు సరఫరాచేయుట	200
4.	2025-2026 సం॥నకు విద్యుత్ సామానులు సరఫరాచేయుట	200
5.	2025-2026 సం॥నకు స్టేషనరీ సామానులు సరఫరాచేయుట	200

తేది: 07-04-2025
ప్రదేశము : అమీనాబాద్

(సం॥)ఎ. జ్యోత్స్న
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, అమీనాబాద్

మాణిక్యంకు ఘన నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి: యర్రబాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు మాతృమూర్తి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య అత్తయ్య స్వర్గీయ ఆకుల మాణిక్యం సంస్మరణ కార్యక్రమం సోమవారం జరిగింది. దేశం పార్టీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై స్వర్గీయ మాణిక్యం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అర్బన్ సీఐ వినోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు సుఖమంచి గిరిబాబు తదితరులు నివాళులర్పించారు.

స్థానికుల సమస్యలు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: చెట్టినాడ్, భవ్య సిమెంట్స్ సంస్థలు స్థానికుల సమస్యలు పరిష్కరించి యథేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా నష్టపోతున్న వారి ప్రయోజనాలు సైతం అంతే ముఖ్యమన్నారు. దాచేపల్లి మండలంలో సిమెంట్ ఫ్యాక్టరీల కారణంగా సమస్యలు ఎదుర్కుంటున్న తక్కెళ్లపాడు, పెదగార్లపాడు, తంగేడ గ్రామస్థుల డిమాండ్లు పరిష్కరించి.. ఫ్యాక్టరీలు తిరిగి ప్రారంభించే విషయమై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సోమవారం కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. భూములు కోల్పోయిన వారికి, స్థానికులకు ఉపాధి కల్పించేందుకు చెట్టినాడ్, భవ్య సంస్థలు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వారం రోజుల్లోగా తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందికి శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తూ నియామక పత్రాలు అందించాలన్నారు. ఫ్యాక్టరీల నుంచి వెలువడే దుమ్ము కారణంగా దెబ్బతింటున్న పంటలు, మైనింగ్ కారణంగా దెబ్బ తిన్న ఇళ్లకు పరిహారం అందించాలన్నారు. ఫ్యాక్టరీల కార్యకలాపాల కారణంగా ప్రభావితమవుతున్న వ్యవసాయ భూములను సిమెంట్ సంస్థలే కొనుగోలు చేయడం లేదా లీజుకు తీసుకోవడం ద్వారా రైతులకు న్యాయం చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో కనీసం 33 శాతం పచ్చదనం ఉండేలా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ప్రభావిత గ్రామాల్లో తాగునీటి సరఫరా వంటి కనీస అవసరాల కోసం కోటి రూపాయలకు తగ్గకుండా సీఎస్ఆర్ నిధులు వెచ్చించాలన్నారు. భవ్య సిమెంట్స్ వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలోని డీఏవీ పాఠశాలను రేపటినుంచి ప్రారంభించకపోతే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, గురజాల ఆర్డీవో మురళీ కృష్ణ, సామాజిక కార్యకర్త సిరిమామిళ్ల వెంకటేశ్వర రావు, చెట్టినాడ్, భవ్య సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ దాడుల్లో రూ. 5 లక్షల అపరాధ రుసుం విధింపు

విశాలాంధ్ర- గురజాల: గురజాల మండలంలో విద్యుత్ శాఖ విజిలెన్స్, ఆపరేషన్ ఆధ్వర్యంలో సోమవారం విస్తృత దాడులు నిర్వహించారు విద్యుత్ శాఖ వివరాల ప్రకారం.. మండల పరిధి దైద, గంగవరం, జేఎం పురం, మాదుగుల, అంజనాపురం, పల్లె గుంత గ్రామాలు, నాగార్జున నగర్, రామకృష్ణాపురం క్యాంపులలో జరిపిన దాడులలో 51 బృందాలు 4 వేల 645 సర్వీసులను తనిఖీ జరిపారు. ఈ తనిఖీలో రూ. 5లక్షల 4 వేలు అపరాధ రుసుం విధించారు. ఈ తనిఖీలో విద్యుత్ మీటర్ లేకుండా, ఉన్నప్పటికీ విద్యుత్ చౌర్యం గా గుర్తించారు. ఇతర కేటగిరీలలో విద్యుత్ వాడకం, అదనపు విద్యుత్ లోడ్ వాడకం, విద్యుత్ వినియోగం కంటే బిల్ తక్కువగా ఇవ్వబడిన కేసులను గుర్తించారు. ఈ దాడులలో డి ఈ ఈలు కే రవికుమార్.ఎన్. మల్లికార్జునరావు, ఎం. శ్రీనివాసరావు, ఏ ఈఈ లు కోటేశ్వరరావు, చంద్రశేఖర్, సతీష్ కుమార్, శివశంకర్, ఆపరేషన్ ఏఈ విజ్ఞాన ప్రసాద్, డి ఈ ఈ, ఏ ఈ ఈ (ఆపరేషన్) పాల్గొన్నారు.

దస్తావేజు(వీలునామా) పోయినది

గుంటూరు సిటీ, చౌడవరం, డోరు నెం.2-22ఎ కాపురస్తులు రేళ్ళ పెద్ద రంగయ్య(లేటు) గారి కుమారుడు రేళ్ళ శ్రీనివాసరావు (సెల్:76600 75189) అను నేను తెలియజేయునది. నా పేరిట గుంటూరు సిటీ, చౌడవరం డి.నెం.53/ఎ, 56ర్లు నందలి చ.గ.357లు డోర్.నెం.2-22 డాబా యిల్లు ది.09-07-2014న నా తల్లి రేళ్ళ నాగమణి గారి నుండి వీలునామా నెం.32/బుక్3/2014 గా ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడినది. కాగా, ఈ వీలునామా ఒరిజినల్‌ను ది.25-03-2025న డొంకరోడ్డు నుండి అరండల్‌పేటకు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు

గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు నిధులు మంజూరు

విశాలాంధ్ర - రెంటచింతల : గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడిఉన్నదన్న హామీ మేరకు అధికారంలోకి రాగానే నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కృషితో స్థానిక గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్స్ పాఠశాల నూతన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. స్థానిక గిరిజన విద్యార్థులు పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో వసతి గృహం లోనే ఉంటూ పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ మోహన్, విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు, స్థానిక టీడీపీ నేతలు ఇటీవల రెంటచింతల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే జూలకంటి గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి గిరిజన విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి నిధులు కేటాయించాలని ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీని ఆదేశించారు. ఈ క్రమంలో సోమవారం ఆయన శ్రీశైలం ఐ టి డీ ఏ ప్రాజెక్టు అధికారిని కలిసి గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలకు త్వరితగతిన నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో జీవో నెంబర్ 44 ప్రకారం రూ. 4 కోట్ల 10 లక్షల 90 వేలు యుద్ధ ప్రాతిపదికన విడుదల చేయనున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. సమావేశంలో ఐ టి డీ ఏ ప్రాజెక్టు డీఈ ఇంతియాజ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda

అమరావతి రోడ్ బ్రాంచి
హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ క్యాంపస్, అమరావతి రోడ్, గుంటూరు.
ఫోన్ : 0863-2220088, 2220084.
Mail: amagun@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, అమరావతి రోడ్ బ్రాంచి, గుంటూరు తరుపున ఈ దిగువ తెలిపిన **ఋణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)**లకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా **ది.21-06-2024**న బ్యాంక్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీచేసినారని అందరూ గమనించగలరు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 4 మరియు/లేదా రూల్ 8 ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **11-09-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.12-09-2024** న వాడుక భాష మరియు ఇంగ్లీషు దినపత్రికలలో సర్ఫేసి చట్టం యొక్క రూలు 8(1) & 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

సర్ఫేసి చట్టం 2002లోని సెక్షన్ 13(4) (ఎ) క్రింద దిగువ సంతకందారుకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత/హామీదారుల యొక్క సెక్యూర్డ్ అస్తులను స్వాధీనం చేసుకొని సదరు ఆస్తులను విక్రయించడం ద్వారా బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిలను రాబట్టుకొనవలసిందిగా ప్రతిపాదించడమైనది.

కనుక, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 చట్టము సందలి రూల్ 8(6) క్రింద అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలోపున పూర్తి బకాయిలను చెల్లించవలసినదిగా 30 రోజుల ప్రకటనను జారీచుయడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజుల లోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును ప్లస్ తదుపరి పడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు వ్యయాలతో సహా చెల్లించి, బ్యాంక్ స్వాధీనములో ఉన్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చివరి అవకాశం ఇవ్వడమైనది. అట్లు చెల్లించుటలో విఫలమైన ఎడల **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" అక్కడ ఏది వున్నదో అది"** పద్ధతి పై ఈ క్రింద పేర్కొన్న పద్ధతులలో ఆస్తులు విక్రయించబడుతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి గల వ్యక్తుల నుండి కొటేషన్‌లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారా బహిరంగ వేలం నిర్వహించుట లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

ఋణగ్రహీతల వివరములు: 1) మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్, తరపున మేనేజింగ్ పార్టనర్ : శ్రీ తన్నీరు శ్రీహరి, తండ్రి: అంకమ్మరావు, నివాసము: డి.నెం. 5-37, టీచర్స్ కాలనీ, జీబీసి రోడ్, కసుకర్రు, పొన్నూరు, పొన్నూరు మండలం, గుంటూరు,ఆంధ్రప్రదేశ్- 522124. **2) శ్రీ తన్నీరు శ్రీహరి, తండ్రి: అంకమ్మరావు, మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్ యొక్క మేనేజింగ్ పార్టనర్, నివాసము:** ఫ్లాట్ నెం. 206, బి-బ్లాక్, శివ గ్రీన్ వ్యాలీ, అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు,ఆంధ్రప్రదేశ్-522034. **3)శ్రీమతి తన్నీరు హేమలత, భర్త: తన్నీరు శ్రీహరి, మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్ యొక్క పార్టనర్, నివాసము:** ఫ్లాట్ నెం. 206, బి-బ్లాక్, శివ గ్రీన్ వ్యాలీ, అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదశ్-522034. **మరొక చిరునామా : తన్నీరు హేమలత, భర్త: తన్నీరు శ్రీహరి, భర్త: తన్నీరు శ్రీహరి, నివాసము:** డి.నెం.1-48, వెల్లలూరు, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212.

సౌకర్యము	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత నోటీసు తేది	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది
టర్మ్ లోను - 59770600005344 క్యాష్ క్రెడిట్ - 59770500001306	21.06.2024	11.09.2024	12.09.2024

బకాయి మొత్తం: ది.**19-06-2024** నాటికి రూ. **5,02,90,272/-** (అక్షరాల ఐదు కోట్ల రెండు లక్షల తొంభై వేల రెండు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) + **20-06-2024** నుండి వర్తించని పడ్డీ మరియు చెల్లించేనాటికి అయ్యే ఇతర ఖర్చులు మొ॥నవి.

ఆస్తి వివరములు :

ప్రైమరీ సెక్యూరిటీ: మెస్సర్స్ సాయి లక్ష్మి ట్రేడర్స్ (గోడౌన్‌లతో పాటు గల రైస్‌మిల్) యొక్క ఇండస్ట్రియల్ భూమి మరియు అందులోని భవనము,

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడి పరిధి, కసుకర్రు గ్రామము, గ్రామ పంచాయతీ, చింతలపూడి గ్రామము లోని డి.నెం. 127-3 నందు మొత్తం ఎ.3-08 సెంట్ల విస్తీర్ణములో 5414-65 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని శ్రీ నీలిశెట్టి రైస్ మిల్లుకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మోతమర్రు సుబ్రహ్మణ్యం మరియు బనంపూడి శ్రీనివాసరావు యొక్క ఆస్తి- 269 లింకులు, **దక్షిణం:** నీలిశెట్టి వెంకట శివకుమారి యొక్క భూమి- 418 లింకులు, **పడమర:** నీలిశెట్టి వెంకట శివకుమారి యొక్క భూమి-265 లింకులు, **ఉత్తరం :** కొసరాజు విజయలక్ష్మి, మారుపూడి శేషగిరిరావు, సారాను మురళీకృష్ణ నుండి కొంత విస్తీర్ణము మరియు 2వ ఐటమ్ ఆస్తి కొంత విస్తీర్ణము మరియు నీలిశెట్టి రైస్ ఇండస్ట్రీస్ యొక్క రోడ్డు కొంత విస్తీర్ణము - 30 లింకులు నుండి మొత్తం -420 లింకులు. ఈ హద్దుల మధ్యగల 5414-65 చ॥గ॥లు లేదా 4526.64 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము, 5269 చ॥అ॥ల ఎ.సి.సి. రైస్ మిల్, 6025 చ॥అ॥ల ఎ.సి.సి. గోడౌన్, 756 చ॥అ॥ల ఆర్.సి.సి. బిల్డింగ్, 335 చ॥అ॥ల ఆర్.సి.సి. జనరేటర్ రూమ్ ఆస్తి.

ఐటమ్ నెం.2 : (ది.30-09-2008 నాటి దస్తావేజు నెం.14 బికె-ఐవి/2008 ప్రకారం) గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడి పరిధి, కసుకర్రు గ్రామము, గ్రామ పంచాయతీ, చింతలపూడి గ్రామము లోని డి.నెం.127-3, డి.నెం.125-1 నందు మొత్తం ఎ.3-08 సెంట్ల విస్తీర్ణములో 35 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** నీలిశెట్టి రైస్ ఇండస్ట్రీస్ యొక్క భూమి - 2 అ॥లు, **దక్షిణం:** నీలిశెట్టి రైస్ ఇండస్ట్రీస్ యొక్క భూమి - 180 అ॥లు, **పడమర:** నీలిశెట్టి వెంకట శివకుమారి యొక్క భూమి-1-6 అ॥లు, **ఉత్తరం :** కొసరాజు విజయలక్ష్మి, మారుపూడి శేషగిరిరావు, సారాను మురళీకృష్ణ యొక్క ప్రహరీగోడ -180 అ॥లు. ఈ హద్దుల మధ్యగల 35 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము, మొత్తం 5449-65 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని మెస్సర్స్ నీలిశెట్టి రైస్ ఇండ్రస్టీస్ పేరునగల రైస్ మిల్, గోడౌన్స్, ఇతర మిషనరీ మరియు పరికరములు మొ॥నవి మరియు అందులోని అనుభుక్తపు హక్కులతో సహా ఆస్తి.

కొలేటరల్ సెక్యూరిటీస్: తనఖావుంచబడిన ఆస్తుల మొత్తం విస్తీర్ణం మరియు హద్దుల వివరాలు:

ఆస్తి నెం.2 : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ జిల్లా, ప్రత్తిపాడు మండలం, నిమ్మగడ్డవారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, ప్రత్తిపాడు గ్రామము, డి.నెం.285-1, సమీప డోరు నెం.6-15 నందు 8954 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మున్నంగి సాంబిరెడ్డి యొక్క భూమి, **దక్షిణం:** గవర్నమెంట్ డొంక, **పడమర :** ఇనగంటి సుబ్బాయమ్మ యొక్క భూమి, **ఉత్తరం:** ఉస్తేపల్లి వీరారెడ్డి, పణుకూరి శేషిరెడ్డి యొక్క భూమి. ఈ హద్దుల మధ్యగల 8954 చ॥గ॥లు లేదా 7486-70 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.

ఆస్తి నెం.3 : బాపట్ల జిల్లా, భట్టిప్రోలు సబ్ జిల్లా, నగరం మండలం, అద్దంకివారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, ధూళిపూడి గ్రామము లోని డి.నెం.68/1, 77/1ఎ, 77/2, సమీప డోరు నెం.4-3 నందు 387.2 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** యదమ గంగాశివపార్వతి యొక్క భూమి, **దక్షిణం:** 18 అ॥ల వెడల్పుగల రోడ్డు, **పడమర :** బచ్చు బసవమ్మ యొక్క భూమి, **ఉత్తరం:** 5 లింకుల వెడల్పుగల డ్రెయిన్ కాలువ. **ఈ హద్దుల మధ్యగల 387.2 చ॥గ॥లకు సమానమైన 323.77 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము ఆస్తి.**

ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం: గుంటూరు, తేది: **26-03-2025** సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

ఓ.ఎస్.నెం.78/2023

బిట్వీన్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రిప్రజెంటెడ్ కంద్రకుంట నిర్మల్ కుమార్,
తండ్రి జోజప్ప, చీఫ్ మేనేజర్, వినుకొండ బ్రాంచి,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా, వినుకొండ,
జె.సి. జె.సి - వాది

ఎదిరి

దేవర గాలయ్య, తండ్రి తిమ్మయ్య
నివాసము:- డోర్ నెం.**5-12**
నడిగడ్డ గ్రామం, కొప్పుకొండ గ్రామ శివారు,
వినుకొండ మండలం, పల్నాడుజిల్లా.
వినుకొండ జె.సి.జె.సి - ప్రతివాది

పై నెంబరు దావాలోని ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్ట్రారు పోస్ట్ ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసిననూ, మీరు తీసుకొనని కారణముచే శ్రీకోర్టువారు జారి చేసిన ఉత్తర్వుల ప్రకారం మీరు ది. **15-04-2025న ఉదయం 10-30గం॥లకు** మీరు స్వయంగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని పై తెల్పిన కోర్టునకు హాజరుకావలెనని, మీరు రానియడల శ్రీ కోర్టువారు పై నంబరు దావాను మీ పరోక్షముగా ఉత్తర్వులు జారి చేయుదురని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:- **15-04-2025**

యలవర్తి శ్రీనివాసరావు, న్యాయవాది,
వినుకొండ, పల్నాడు జిల్లా
సెల్.నెం.**9440835056**

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అనగా గాదె శివ కోటిరెడ్డి గారి కుమారుడు విజయ్ భరత్ రెడ్డి, డోర్ నెంబర్ 1-109, వల్లూరు గ్రామము, వల్లూరు పోస్టు, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా, గారి నుండి సమాచారము పొంది యావన్మందికి తెలియచేయునది యేమనగా,నా క్లయింట్ మార్చి 05, 2025వ తేదీన మున్నంగి రాధా మాణిక్యమ్మ, భర్త బ్రహ్మానందం రెడ్డి, డోర్ నెంబర్ 1-92/1, వల్లూరు(గ్రామం &పోస్టు), కాకుమాను(మం) నుండి యీ క్రిందీ షెడ్యూల్స్ దాఖలా ఆస్తులను విక్రయ దస్తావేజులు నెంబర్లు 1091/2025, మరియు 1074/2025 (భట్టిప్రోలు రిజిస్టర్ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడినవి) ద్వారా క్రయం పొంది తదాది సర్వ హక్కులతో అనుభవిస్తూ ఉన్నారు. అయితే సదరు పై చెప్పబడిన మున్నంగి రాధా మాణిక్యమ్మ గారు తనకు చెందిన దస్తావేజులు నెంబర్లు 1)624/1996, 2)104/1993, 3)663/1991, 4)832/1994 మరియు ఇతర దస్తావేజులను క్యారీ బ్యాగ్ లో పెట్టుకుని ది.16-12-2024న బైక్ పై వెనుక కూర్చుని వల్లూరు నుండి చినలింగాయపాలెం బ్యాంక్‌కు బైక్ పై వెళుతూ వుండగా దారిలో క్యారీ బ్యాగ్ తెగిపోయి క్రిందకి జారి పడిపోయినవి.సదరు విషయం రాధా మాణిక్యమ్మ గారు గమనించలేదు. వారు బ్యాంక్ వద్దకు వెళ్ళి పరిశీలించగా దస్తావేజుల క్యారీ బ్యాగ్ కనిపించలేదు. సదరు విషయమై వెతికి దరిమిలా కాకుమాను పోలీస్ వారికి ది.27-01-2025న రిపోర్ట్ ఇవ్వగా సదరు పోలీస్ వారు విచారించి నాన్ Traceble సర్టిఫికెట్‌ను ఇచ్చి వున్నారు. కాబట్టి షెడ్యూల్స్ దాఖలా ఆస్తులకు సంబందించిన లింకు దస్తవేజులు లేవని/పోయినవని గ్రహించిన తరువాతనే సదరు మున్నంగి రాధా మాణిక్యమ్మ గారు పై చెప్ప బడిన విక్రయ దస్తావేజులు 1091/2025 మరియు 1074/2025ల ద్వారా నా క్లయింట్ కొనుగోలు చేసివున్నారు. ఇట్లుండగా నా క్లయింట్ కెనరా బ్యాంకు, చిన లింగాయపాలెం బ్రాంచ్ క్రాప్/మోర్ట్ గేజ్ లోన్ తీసుకోబోతున్నారు, కాబట్టి ఈ క్రిందీ షెడ్యూల్స్ దాఖలా ఆస్తులను గురించి కానీ, దీని యొక్క లింకు దస్తావేజులు అనగా 1)624/1996, 2)104/1993, 3)663/1991, 4)832/1994 విక్రయ దస్తావేజులు, ఎవరికయినా ఆక్షేపణలు, అభ్యంతరములు వున్న ఎడల ఈ బహిరంగ ప్రకటన తేదీ లగాయతు 10 రోజుల లోపు నాకు కానీ, నా క్లయింట్‌కు కానీ లిఖిత పూర్వకంగా తెలియచేయగలరు. సదరు గడువు 10 రోజుల తరువాత నా క్లయింట్ కెనరా బ్యాంకు, చిన లింగాయపాలెం బ్రాంచ్ నుండి లోన్ పొందుటకు అర్హుడిగా భావించబడును.

విక్రయ దస్తావేజు నెంబర్ 1091/2025, భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ది. 10-03-2025. షెడ్యూలు: **1వ అయిటం:** గుంటూరు డి॥, కాకుమాను సబ్ డి. యిలాకా వల్లూరు గ్రామం తాలుకు వల్లూరు గ్రామ పంచాయితికి చెందిన డి.నెం.354/1రు య.4-11సెంట్లు మింజుమలె నాకు హక్కు కలిగి నీకు విక్రయించిన య.2-05 సెంట్లు లేక హె 0-820లు శేరి మాగాణి భూమికి **హద్దులు.తూర్పు:**సర్కార్ డొంక హద్దు, **దక్షిణం:**2వ అయిటం డి.నెం.354-2రు లోని య.2-05 సెంట్లు భూమి హద్దు,**పడమర:**ఈమని సీతారామిరెడ్డి గారి భూమి హద్దు,**ఉత్తరం:**డి.నెం.353-1-బిరు లో బోదె కాలువ హద్దు,యీ హద్దుల మధ్య గల య.2-05 సెంట్లు లేక హె.0-820లు సేరి మాగాణి భూమి యున్న.

2వ అయిటం:కాకుమాను సబ్ డి. యిలాకా వల్లూరు గ్రామం తాలుకు వల్లూరు గ్రామ పంచాయితికి చెందిన డి.నెం.354/2 రు నాకు హక్కు కలిగి నీకు విక్రయించిన య 2-05 సెంట్లు లేక హె 0-820లు శేరి మాగాణి భూమికి **హద్దులు.తూర్పు:**సర్కార్ డొంక హద్దు,**దక్షిణం:**ఈమని రంగారెడ్డి గారి భూమి హద్దు, **పడమర:**పొలిమేర డొంక హద్దు,**ఉత్తరం:** 1వ అయిటం డి.నెం. 354-1రులో య.2-05సెంట్లు భూమికొంత, ఈమని సీతా రామిరెడ్డి గారి భూమి కొంత హద్దు,ఈ హద్దుల మధ్య గల య. 2-05సెంట్లు లేక హె 0-820లు శేరి మాగాణి భూమి మాత్రం. వెరసి 2 అయిటంలు ఏకఖండముగా గల య 4-10 సెంట్లు లేక హె.1-640లు శేరి మాగాణి భూమి మాత్రం.

విక్రయ దస్తావేజు నెంబర్.1074/2025, భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ది.07-03-2025. షెడ్యూలు: **1వ అయిటం:** గుంటూరు డి., కాకుమాను సబ్.డి. యిలాకా వల్లూరు గ్రామం తాలుకు వల్లూరు గ్రామ పంచాయితికి చెందిన డి.నెం.293-2రు య. 3.57సెంట్లు మింజుమలె నాకు హక్కు కలిగి నీకు విక్రయించిన య.1.72 సెంట్లు లేక హె 0-688లు శేరి మాగాణి భూమికి **హద్దులు.తూర్పు:** సర్కార్ డొంక వెంబడి పంట కాలువ హద్దు,**దక్షిణం:**పోకూరి శివ రామకృష్ణ గారి భూమి కొంత, 2వ అయిటం డి.నెం.293-3రు లోని య.1-14సెంట్లు భూమి కొంత హద్దు,**పడమర:**లేటు ధూళిపాళ్ల పున్నయ్య గారి భూమి హద్దు,**ఉత్తరం:**పోకూరి సాంబశివరావు గారి భూమి హద్దు,యీ హద్దుల మధ్య గల య.1-72 సెంట్లు లేక హె 0-688లు శేరి మాగాణి భూమి యున్నా,

2వ అయిటం:గుంటూరు డి.,కాకుమాను సబ్.డి. యిలాకా వల్లూరు గ్రామం తాలుకు వల్లూరు గ్రామ పంచాయితికి చెందిన డి.నెం.293-3రు య. 3-43 సెంట్లు మింజుమలె య.1-14. సెంట్లు లేక హె 0-458 లు శేరి మాగాణి భూమికి హద్దులు. **తూర్పు:** పోకూరి శివ రామకృష్ణ గారి భూమి హద్దు,**దక్షిణం:** వేల్పూరి శివయ్య, తేల్ల రాధ గార్ల భూమి హద్దు,**పడమర:** బండారు రాగ ప్రియ, అభిషేక్ గార్ల భూమి హద్దు,**ఉత్తరం:** 1వ అయిటం భూమి కొంత, ధూళిపాళ్ల పున్నయ్య గారి భూమి హద్దు.ఈ హద్దుల మధ్య గల య 1-14. సెంట్లు లేక హె. 0-458లు శేరి మాగాణి భూమి మాత్రం. వెరసి 2 అయిటంలు ఏకఖండముగా గల య.2.86. సెంట్లు లేక హె 1-146 లు శేరి మాగాణి భూమి మాత్రం.

B. BALAJI VISWANADHA REDDY, Advocate,
Nagarampalem,Guntur, Cell:9032250124

రైతులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెదనందిపాడు, అబ్బినేనిగుంటపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కేంద్రాల వద్ద రైతులకు సోమవారం డాక్టర్ టి.కమలాకరరావు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ దాసరి శ్రీనివాసరావు, వ్యవసాయ పరపతి సంఘాల కార్యదర్శులు మదమంచి శ్రీనివాసు, కొండేపాటి భాస్కరరావు, సిబ్బంది మేడిద మహేంద్ర, సామాజిక ఆరోగ్య కార్యకర్త ప్రసాదు స్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాపి రెడ్డికి ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-పెదకాకాని : మాజీ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తండ్రి మోదుగుల పాపిరెడ్డి రాత్రి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాపిరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

స్వచ్ఛ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 60 అడుగుల రోడ్డు హైస్కూల్ బజార్ లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వయంగా పూడికతీశారు. క్రిష్టియన్ పాలెం5 వలైన్ లో.23వ వార్డ్ బాపనయ్య నగర్ పలు వార్డ్ లో పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు.

కుక్కల బారి నుంచి నగర ప్రజలను కాపాడండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరంలో రోజురోజుకు కుక్కల బెడద పెరిగిపోతుందని, మనుషుల ప్రాణాలు సైతం తీసే స్థాయికి వాటి దాడులు చేరడం శోచనీయమని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ఆందోళన వ్యక్తం చేశారు. వీధి కుక్కల దాడిలో ఆదివారం మరణించిన ఇజాక్ అనే బాలుడి మృతదేహాన్ని వారి నివాసం ఐద్వానగర్‌లో సోమవారం సీపీఐ నాయకుల బృందం సందర్శించి నివాళులర్పించారు. బాలుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజలను కుక్కల దాడి నుంచి కాపాడాలని నగరపాలక సంస్థ అధికారులను కోరారు. వివిధ కాలనీలలో గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతున్నాయని, వీటిని నియంత్రణ చేయాలని అన్నారు. గతంలో కుక్కలను నగర శివారు ప్రాంతాలలో వదిలిపెట్టడం జరిగేదని, కానీ ఇప్పుడు కుటుంబ నియంత్రణ చేసి మరల ఆ ప్రాంతంలోనే వదులుతున్నారని అన్నారు. కుటుంబ నియంత్రణ కూడా సక్రమంగా జరగడం లేదన్నారు. ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి కుక్కలకు పూర్తి స్థాయిలో నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించాలని, లేనిపక్షంలో ప్రజలు ఇబ్బందులుపడటం ఖాయమని అన్నారు. కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి కేవలం రూ.5 లక్షలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. సంఘటన జరిగినప్పుడల్లా అధికారులు హడావుడి చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, ధూపాటి వెంకటరత్నం, జంగాల చైతన్య, మొహిద్దీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-తెనాలి : ఇల్లులేని నిరుపేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు స్థలాన్ని, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు వెంటనే విడుదల చేయా లని, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకో వాలని సీపీఐ తెనాలి పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గాంధీనగర్ పార్టీ కార్యాల యంలో సీపీఐ సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. ఇల్లులేని నిరుపేద ప్రజలు వేలాది మంది నివసిస్తున్నారని వారికి ఇళ్ళ స్థలాలు త్వరితగతిన కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోతే పేద ప్రజల పక్షాన పోరాటానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. సీపీఐ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, బొల్లిముంత కృష్ణ, కోలా శేఖర్, రాజేష్, తేజ, ఏఐఎస్ఎఫ్ సభ్యులు పాశం వెంకటేష్, గందు శివ, చెన్నారు సాయి, చక్రి, పండు, పవన్, భాను తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ పోరాట ఫలితంగా పల్లాలమ్మ చెరువులోని నీటిని బయటకు పంపించకుండా అధికార యంత్రాంగం నిలిపివేసింది. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ పెదకాకాని పల్లాలమ్మ చెరువులోని నీరు చేపల పాటదారులు బయటికి పంపించుటపై సీపీఐ తరపున పోరాటం చేసి అధికారుల చేత నిలిపివేశామని తెలియజేశారు. ఈ చర్య వల్ల పెదకాకాని గ్రామంలో గల బావులు, బోరులలో భూగర్భ జలాలు నిండుగా ఉండటంతోపాటు పశువులు, పక్షు లకు దాహార్తి తీర్చే విధంగా చర్యలు చేపట్టుటకు సహక రించిన ప్రభుత్వ ఉన్నత అధికారు లు, మీడియా మిత్రులకు అభినందనలు తెలియజేశారు. గ్రామ ప్రజలు కూడా ఈ నిర్ణయంపై హర్షం తెలియపరచటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని అగస్టీన్, బొట్టు శ్రీనివాసరావు, ఆర్.మోజేష్ బాబు, సీహెచ్ విజయలక్ష్మి, ఆశవి, ఆర్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-తాడేపల్లి : పేదల దశాబ్దాల కలను సాకారం చేస్తూ... ఇళ్లకు పట్టాలు అందిస్తూ... ఎన్నికల హామీని నెరవేరుస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఉండవల్లి గ్రామ ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని టీడీపీ యువనేత గాదె వినయ్ అన్నారు. నారా లోకేష్ పట్టాలు పంపిణీ చేసే సభ ప్రాంగణానికి బస్సులు బయలుదేరే, దేవుని మాన్యం గ్రౌండ్ వద్ద గాదె వినయ్ విలేకరులతో మాట్లాడారు. తొలుత ప్రజా నాయకుడు, నారా లోకేష్ చిత్రపటాన్ని పాలతో అభిషేకం చేశారు. పెద్దఎత్తున మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని జై లోకేష్... జై జై లోకేష్ అంటూ హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బసివిరెడ్డి, దాసరి కృష్ణ, గాదె శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, కునపరెడ్డి రమేష్ జ్యోతిబసు, రాయపూడి కిరణ్, నరేష్, మహేష్, కునపరెడ్డి ప్రదీప్, జనసేన నాయకులు రాజా రమేష్ పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: నాణ్యమైన విద్యను ఆహారంను అందిస్తున్న తరుణంలో బాలల భద్రత ప్రశ్నార్థకంగా తయారైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. ఆమె సోమవారం పట్టణంలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. రైల్వే ట్రాక్ ప్రక్కన ఇరవై అడుగుల దూరంలో టాయిలెట్స్ పక్కన సేఫ్టీ వాలు లేనందువల్ల ప్రమాదం పొంచి ఉన్నట్లు గుర్తించారు దీనిపై స్పందించిన కమిషన్ జిల్లా విద్యాశాఖ అధికారికి 15 రోజుల్లో సేఫ్టీ వాళ్ళు నిర్మించాలని పిల్లల రక్షణకు భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరి, డిసిపిఓ, డి శౌరి, డిసిపిఓ, రేవతి, సూపర్వైజర్ పార్వతి ప్రధానోపాధ్యాయుడు మూర్తి,, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-తుళ్లూరు: తుళ్లూరు పోలీస్ స్టేషన్లో డీఎస్పీ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరిపై నిఘా ఉంటుందున్నారు.

రూ.1534 కోట్ల వార్షిక బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ రూ.1534 కోట్ల అంచనాలతో కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గుంటూరు నగరపాలక సంస్థ 2025-26 వార్షిక బడ్జెట్‌పై నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీలా అధ్యక్షతన సోమవారం జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో విపులంగా చర్చించి మెజారిటీ సభ్యుల అభిప్రాయంతో బడ్జెట్‌ను ఆమోదించారు. తొలుత ఐద్వానగర్‌లో వీధికుక్క దాడికి గురై మృతి చెందిన బాలుని(ఐజాక్) మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగరంలో వీధి కుక్కల నియంత్రణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసి, చర్యలు తీసుకుంటామన్నారు. జంతు ప్రేమికులతో కూడా సమావేశమై వారి సూచనలు కూడా పరిగణలోకి తీసుకొని భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి ఐజాక్ మృతికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడాలన్న ఆదేశాల మేరకు రూ.5 లక్షల చెక్కును అందించామన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ వీధి కుక్క దాడిలో ఐజాక్ మృతి బాధాకరమన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించిన 31,400 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ, యాంటీ రేబిస్ వాక్సినేషన్‌కు స్నేహ వెల్ఫేర్ సొసైటీకి సెంట్రల్ యానిమల్ వెల్ఫేర్ బోర్డు కేటాయించిందన్నారు. అందులో భాగంగా 4 వేలకు పైగా కుక్కలకు సదరు సర్జరీలు చేశారన్నారు. మంగళవారం నుంచి నగరంలో తిరిగి ఏబీసీ ర్యాబీస్ వాక్సినేషన్ ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు, టీడీపీ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

లలితా హాస్పిటల్‌లో 25శాతం రాయితీతో పరీక్షలు

డాక్టర్ పీవీ రాఘవశర్మ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నందు ఈ నెల 7వ తేదీ నుంచి 30వ తేదీ వరకు హోల్ బాడీ స్కాన్‌తో పాటు అన్ని ఆరోగ్య పరీక్షలపై 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆ హాస్పిటల్స్ ఛైర్మన్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీవీ రాఘవ శర్మ పేర్కొన్నారు. సోమవారం హాస్పిటల్ ప్రాంగణం నందు 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు సుమారు 300 మంది పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం డాక్టర్ పీవీ రాఘవశర్మ మాట్లాడుతూ అవగాహనతోనే సుమారు 80శాతం వ్యాధులను నేడు అవగాహన ద్వారా నివారించవచ్చన్నారు. హాస్పిటల్ డీన్, సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు రోడ్డు యాక్సిడెంట్లు వల్ల తలకి గాయాలు వల్ల కలిగే ప్రమాదాలను గురించి తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ అండ్ జనరల్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన వారు లేదా వంశపారంపర్యంగా వ్యాధుల చరిత్ర ఉన్న వారు ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం ద్వారా గుండె జబ్బులు, పక్షవాతాలు, కిడ్నీ, లివర్, క్యాన్సర్ వంటి వ్యాధులను తొందరగా గుర్తించి నివారించవచ్చని అన్నారు. ఆర్థోపెడీషియన్ డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన స్త్రీలు ఎముకల బలం కోసం కాల్షియం మందులు, వ్యాయామం చేయాలని సూచించారు. యూరాలజిస్ట్ డాక్టర్ శరవణ కుమార్ కిడ్నీ స్టోన్స్ నివారణ జాగ్రత్తలు వివరించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రహాస్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజేష్, చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్ట్ డాక్టర్ నఫీజ్, కార్డియాలజిస్ట్ డాక్టర్ మోహనార్జున్, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ అయ్యప్ప, సైకియాట్రిస్ట్ డాక్టర్ అజయ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ వివన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో నున్న హైస్కూల్ విద్యార్థుల సత్తా

–ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో ఎన్టీఆర్ జిల్లాకు రెండోస్థానం

విశాలాంధ్ర- విజయవాడ స్పోర్ట్స్ : తూర్పు గోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో ఈ నెల 5, 6 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల రెజ్లింగ్ (కుస్తీ) పోటీలలో విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పతకాల పంట పండించారు. అండర్ - 15, అండర్ - 20 బాలుర, బాలికల విభాగాలలో మొత్తం తొమ్మిది పతకాలను పాఠశాల విద్యార్థులు సాధించారు. దీంతో రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో ఎన్టీఆర్ జిల్లా రెండోస్థానం లో నిలిచింది. పాఠశాలకు చెందిన జీ శైలజ, బీ హేమంత్ సాయి తేజ కుస్తీ పోటీలలో బంగారు పతకాలు సాధించారు. అలాగే టీ స్నేహలత, డీ దీపిక, డీ సంతోష్ రజత పతకాలను కైవసం చేసుకోగా, సీహెచ్ బిందు, టీ వీణా మాధురీ, టీ చిట్టెమ్మ, కె శుశాంత్ కాంస్య పతకాలను సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను హైస్కూల్ ప్రధానోపాధ్యా యుడు వజ్రాల భూపాల్‌రెడ్డి సోమవారం అభినందించారు. రాష్ట్రస్థా యిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ శ్రీలతను కూడా ఆయన అభినందించారు. నున్న హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ కారణంగా ఓవ రాల్ చాంపియన్‌షిప్‌లో ఎన్టీఆర్ జిల్లాకు రెండోస్థానం లభించడం హర్షణీయమన్నారు.

క్రాంప్టన్ నుంచి 3-స్టార్ శక్తి ఆదా అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట: కన్స్యూమర్ డ్యూరబుల్స్ విభాగంలో అగ్రగామిగా ఉన్న క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, తన కొత్త ప్రీమియన్ అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్‌ను ప్రవేశపెట్టిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఉత్పాదన గురించి క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హోమ్ ఎలక్ట్రికల్స్ పంప్స్ బిజి నెస్ హెడ్ రజత్ చోప్రా మాట్లాడుతూ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో డిజైన్ అధునాతనత ద్వారా రోజువారీ జీవితాన్ని ఉన్నతీకరించే ఉత్పత్తులను రూపొందించడానికి మేం కృషి చేస్తున్నాం. అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్ ఈ నిబద్ధతను సూచిస్తుందన్నారు. అధునాతన సాంకేతికతను సొగసైన డిజైన్‌తో సజావుగా మిళితం చేస్తుందన్నారు. ఈ ప్రీమియం ఫ్యాన్ ఇంటి సౌందర్యాన్ని మెరుగుపరుస్తూ అసాధారణ పనితీరును అందించ డానికి రూపొందించబడిందన్నారు. శక్తి ఆదాపై దృష్టి సారించి కచ్చితమైన హస్తకళను కలపడం ద్వారా, కార్యాచరణకు మించి ఉండే ఫ్యాన్‌ను మేం సృష్టించాం ఇది మీ ఇంట్లోకి విలాసాన్ని, శైలిని తెస్తుంది” అని అన్నారు. క్రాంప్టన్ అవాన్సర్ స్విర్ల్ సీలింగ్ ఫ్యాన్ 6 కొత్త రంగులలో లభిస్తుందన్నారు. కాంచ్ క్రీమ్, ఐస్ కాఫీ, షాడో గ్రే, డార్క్ సఫైర్, అమెరికానో బ్రౌన్ కోకో గోల్డ్. ఈ ఉత్పాదన ఎమ్మార్పీ ధర రూ. 7499. ఇది అన్ని క్రాంప్టన్ అధీకృత రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో లభిస్తుందిఒక బ్యాలెరినా నృత్య కళాకారిణి అందమైన నాట్యవిలాసం నుండి ప్రేరణ పొందిన అవాన్సర్ స్విర్ల్, చక్కదనం, డైనమిక్ కదలికను కలిగి ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన ఉత్పాదన 5 సంవత్సరాల డ్యూరాటెక్ వారంటీతో వస్తుందన్నారు. ఇది కొనుగోలుదారు సంతృప్తి పట్ల క్రాంప్టన్ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుందన్నారు.

సామ్‌సంగ్ నుంచి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబో

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తమ బెస్పోక్ ఏఐ లాండ్రీ ఉపకరణాల శ్రేణి బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబోకు ఆల్-ఇన్-వన్ వాషర్, ఎలక్ట్రిక్ డ్రైయర్‌ను జోడించినట్లు ప్రకటించింది. ఏడు అంగుళాల ఏఐ హోమ్ టచ్‌స్క్రీన్‌తో కూడిన ఈ మిశ్రమ యూనిట్ వాషింగ్, డ్రైయింగ్ మధ్య లాండ్రీని బదిలీ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది. “సామ్‌సంగ్ వద్ద , జీవితాన్ని సులభతరం చేసే, మరింత సమర్థవంతమైన స్థిరమైన స్మార్ట్ హోమ్ సొల్యూషన్‌లను సృష్టించడం మా లక్ష్యం. అదే అదే సమయంలో పనితీరు, శైలి రెండింటిలోనూ ఇంటి ప్రాంగణాన్ని తదుపరి స్థాయికి తీసుకుని వెళ్లాలనుకుంటున్నాం” అని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్‌లో డిజిటల్ ఉపకరణాల వ్యాపారం కోసం ఈవిపి, ఆర్ అండ్ డి హెడ్ జియోంగ్ సీయుంగ్ మూన్ అన్నారు. లభ్యత, ముందస్తు ఆర్డర్లు సామ్‌సంగ్ యొక్క బెస్పోక్ ఏఐ లాండ్రీ వెంటెడ్ కాంబో రెండు ప్రీమియం రంగుల్లో వస్తుంది.

మాచవరం మేజర్‌కు నీటిని విడుదల ఆపాలి

విశాలాంధ్ర - గన్నవరం : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3 వ జోన్ లోని నూజివీడు బ్రాంచ్ కాలువ కు వారం రోజుల క్రితం నీటి విడుదల చేసిన అనంతరం ఈదర దగ్గర మాచవరం మేజర్ రెగ్యులేటర్ నుండి దిగువ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసిన నేపథ్యంలో అవి ఈరోజు మధ్యాహ్నం మాచవరం మేజర్ 6.00 కి.మీ. ఆగిరిపల్లి మండలం శోభనాపురం చేరుకోగా 6.00 కి.మీ. వంతెన దగ్గర నుండదిగువకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు (నున్న) ,వైస్ చైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు (బొద్దనపల్లి) స్థానిక ఎన్.ఎస్.పి.అధికారులతో కలిసి పరిశీలించారు ఆ సమయంలో 90 క్యూసెక్కులు దిగువకు విడుదల అవటాన్ని గమనించారు. ఈ సందర్భంగా ఇదే విషయమై ఈరోజు సాయంత్రం గన్నవరం లోని నాగర్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ క్యాంప్ కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ పైన నూజివీడు బ్రాంచ్ కాలువ నుంచి తీవ్ర నీటి ఎద్దడి ఉన్న దృష్ట్యా మాచవరం మేజర్ కు కేవలం 90 క్యూసెక్కు లు మాత్రమే వస్తున్నాయని ఈ నీటి పరిమాణాన్ని 300 క్యూసెక్కులకు పెంచి ఏప్రిల్20వరకు సాగు నీటిని విడుదల చేయాలని ఎన్.ఎస్.పి. ఉన్నతాధి కారు లకు విజ్ఞప్తి చేశారు. మాచవరం మేజర్ గుండా సాగర్ జలాలు ప్రస్తుతం నూజివీడునియోజకవర్గం శోభనాపురం వరకే వచ్చాయని ఇంకా దివ ప్రాంతంలోని గన్నవరం నియోజకవర్గంలోని గొల్లనపల్లి, కొండపావులూరు, సూరంపల్లి, నున్న నీటి సంఘాల పరిధిలో ఆరుతడి పంటలకు, త్రాగు నీటి చెరువులకు ఇవ్వవలసి ఉందని అట్లాగే జక్కం పూడి మేజర్ ద్వారా దిగువ ప్రాంతానికి సాగునీరు ఇవ్వవలసి ఉన్న దృష్ట్యా మాచవరం మేజర్ కు డిశ్చార్జిని300క్యూసెక్కులు పెంచాలని ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రెడ్డిగూడెం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ యర్రా వెంకట శ్రీ నివాసరావు ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు వై.నవీన్ బాబు, కే.ప్రసన్నకుమార్ ఆయకట్టు ప్రముఖులు నల్లజాల హరిబాబు, నక్క బోయిన బాబూరావు, వేటూరి నాగమల్లేశ్వరరావు, నిమ్మగడ్డ శ్రీనివాస రావు, నల్లజాల రాజారావు, నక్కబోయిన రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

చదువుంటేనే సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర - గుడివాడ : చదివే ఇంటికి వెలుగు అని దొండపాడు గ్రామ సర్పంచ్ చోరగుడి సురేఖ అన్నారు. సోమవారం లేట్రసీ ఇండియా ట్రస్ట్ చెన్నై, రాజా రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో దొండపాడులోని చెంచుల కాలనీలో నిర్వహించారు. చదువురాని నిరక్షరాశులైన పెదపారుపూడి వంతెన, ఈదుల మద్దాలి, మొదలైన గ్రామాలలోని ఎరుకుల తదితర కులానికి చెందిన వారికి చదువు పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేఖ మాట్లాడుతూ నిరక్షరాశులను అక్షరాసులుగా ఉండల న్నారు. ఆర్.ఆర్.యు.డి.ఎస్ అధ్యక్షులు లంకపల్లి పురుషోత్తంబాబు మాట్లాడుతూ ఇంటిలోని పెద్దలం దరూ పిల్లలందరూ చదువుకొని వారి జీవితాలను బాగు చేసుకుంటారని, సైబర్ నేరాల పై అవగాహన ఉండలన్నారు. తమ సంస్థ తరపున 10 కేంద్రాలను ప్రారంభించినామన్నారు. కమ్యూనిటీ హాల్‌లో కేంద్రం నిర్వహణ ట్రైనింగ్ ఇచ్చిన టీచర్లు చేత విద్యాబోధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ దేవరకొండ వరలక్ష్మి, టీచర్ ధనికొండ నాగలక్ష్మి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

అధునాతన ఫీచర్లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో భద్రత, సౌకర్యం, సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపె ట్టినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) వెల్లడించింది. భారతదేశపు మొట్టమొ దటి సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్యువిగా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే ఒక లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. ఇది దాని వినూత్న సాంకే తికత, అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తి వంతమైన పనితీరు, ప్రీమియం డ్రైవింగ్ అను భవంతో హృదయాలను గెలుచుకుంటూనే ఉంది. మెరుగైన ఫీచర్ అప్‌గ్రేడ్‌లతో కూడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఆకర్షణీయమైన ప్రారంభ ధర రూ. 11.34 లక్షల (ఎక్స్ షోరూమ్)తో లభిస్తుంది.

చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కలిగించాలి

విశాలాంధ్ర - విజయవాడ: శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసానికి పిల్లలకు చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి కలి గిం చాలని కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గుత్తి కొండ సుభాష్ చంద్రబోస్ తల్లిదండ్రులు సూచించారు. సోమవారం కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14, 16, 18సంవత్సరాల లోపు విద్యార్థులకు బాస్కెట్ బాల్ పోటీలను ఆంధ్ర లయోలా కాలేజీలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విజయం సాధిం చాలంటే కృషి ,పట్టుదల ఎంతో అవసరమని తల్లిదండ్రులు బాధ్య తగా ఉంటే పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించ గలుగుతా మని అన్నారు. అండర్ 14 బాయ్స్ ఫైనల్‌లో గన్నవరం సెయింట్ జాన్స్ పై వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అట్లూరి ప్రణవ్, బండి హనీష్, నాహీద్, తేజ గెలుపొందారని కోచ్ మొహమ్మద్ ఇబ్రహీం తెలిపారు. అండర్ 16 బాయ్స్ ఫైనల్స్ విపి ఎస్ ఎ, బి లు తలపడి ఎ టీమ్ చాంపియన్స్ బాలికల కేటగిరీ లో విపిఎస్ ఎ టీం, అండర్ 18 బాయ్స్ కేటగిరీ లో స్విస్ స్క్వాడ్ టీంలు గెలుపొందారని తెలిపారు. ఈ కార్య క్రమంలో కృష్ణాజిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అట్లూరి ప్రశాంత్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్ని దానల్లో అన్నదానం గొప్పది

విశాలాంధ్ర - గుడివాడ : అన్ని దానల్లో కన్న అన్నదానం గొప్పదని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ అన్నారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని గాంధీభొమ్మ సెంటర్ సమీపంలోని పెద్దమల్లు వెంకటేశ్వరరావు, కొత్త మురళీల అధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ముగిసిన సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల సురేష్ కుమార్, పెద్దమల్లు పద్మావతి, తిరివీధులు సుబ్బారావు, కొత్త సుబ్బారావు పాల్గొన్నారు.

6-10 శాతం మంది మాత్రమే అగ్రశ్రేణి వ్యవసాయ కంపెనీల్లో పనిచేస్తున్నారు

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ (ఐఐఎం), గోద్రేజ్ డిఈఐ ల్యాబ్‌ల సహకారంతో వైవిధ్యభరితమైన ఆర్ అండ్ డి - కేంద్రీకృత ఆహారం, వ్యవసాయ-వ్యాపార సమ్మేళ నం అయిన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), తమ రెండవ వ్యవసాయ మహిళా సదస్సులో “వ్యవ సాయ వ్యాపారంలో మహిళలు - అవకాశాలు, సవాళ్లు” అనే నివేదికను విడు దల చేసింది. భారత దేశ వ్యవసాయ శ్రామిక శక్తిలో మహిళలు 64.4 శాతం ఉన్నారని, అయినప్పటికీ అగ్ర వ్యవసాయ, వ్యవసాయ సం బంధిత కంపెనీలలో 6 శాతం నుండి 10 శాతం మంది మాత్రమే పనిచేస్తున్నారని నివేదిక వెల్ల డించింది. ఈ నివేదికపై గోద్రేజ్ ఆగ్రో వెట్ మేనే జింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ మాట్లా డుతూ, మహిళల మార్గదర్శకత్వాన్ని ప్రోత్సహిం చడం, పరిశ్రమ అవసరాలకు నైపుణ్యాలను సమలేఖనం చేయడం, సమ్మిళిత పర్యావరణ వ్యవస్థ లను పెంపొందించడం, అర్థవంతమైన మార్పు ను నడిపించడం, స్థిరంగా, సమానమైన రంగాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

విజయవాడలో ఆధునిక వెర్టిగో, ఎపిలెప్సీ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, విజయవాడ ఎం.జి రోడ్ శాఖలో ఆధునిక వెర్టిగో మరియు ఎపిలెప్సీ స్పెషాలిటీ క్లినిక్‌ను ప్రముఖ న్యూరాలజిస్టులు డాక్టర్ ఎన్.వి. సుందర చారి, ప్రిన్సిపాల్, గుంటూరు మెడికల్ కాలేజ్ మరియు రిటైర్డ్ మేజర్ జనరల్ డాక్టర్ ఎస్. కుమారవేలు, చీఫ్ న్యూరాలజిస్ట్, ఆస్టర్ రమేష్ గ్రూప్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎన్.వి. సుందరాచారి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వెర్టిగో మరియు ఎపిలెప్సీ కేసులు పెరుగుతున్నాయని ప్రజలలో ఆ వ్యాధులపట్ల అవగాహన కలిగించడం, అపోహలను తొలగించడం, సరైన వ్యాధి నిర్ధారణతో ఖచ్చితమైన వైద్యాన్ని అందించడం ద్వారా రోగికి ఉపశమనం కలిగించాలని, ఈ విధంగా అన్ని రకముల న్యూరాలజీ వ్యాధులకు వైద్యాన్ని అధునాతన వైద్య పరికరాలతో అందుబాటులోనికి తీసుకు వచ్చినందుకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ మరియు వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ, వెర్టిగో మరియు ఎపిలెప్సీ రోగులకు ప్రత్యేకంగా ఆధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక వైద్య విభాగాలను ఏర్పాటు చేసామని 8 మంది న్యూరాలజిస్టులు, 3 న్యూరో సర్జన్ల వైద్య బృందంతో పూర్తి స్థాయి న్యూరాలజీ వైద్య విభాగాన్ని, అత్యాధునిక వైద్యపరికరాలతో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ క్లస్టర్ నందు ఏర్పాటు చేసామని అదేవిధంగా న్యూరాలజీలో డి.ఎన్.బి. కోర్సులు నిర్వహిస్తున్నామని తెలియచేసారు. ఈ ప్రారంభోత్సవంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం. ఎస్. రామమోహనరావు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. మమత రాయపాటి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నాదెళ్ల గిరిబాబు, యూనిట్ హెడ్ డాక్టర్ కారుపాటి సుదర్శన్, క్లస్టర్ మార్కెటింగ్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పామర్రు : మండల పరిధిలోని ఉండ్రపూడి వీరాంజనేయ స్వామి ఆలయం లో సోమవారం శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అధికారుల కలసి భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ చేశారు.భక్తులతో కలిసి కోలాటం ఆడారు. ఈయనతో పాటు జనసేనఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ మరియు కూటమి నాయకులు. భక్తులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నగరంలో విస్తృతంగా డీసిల్టింగ్ పనులు

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : నగరంలో డీసెల్టింగ్ పనులను విస్తృతంగా చేపట్టి, వర్షపు నీరు రోడ్లపై నిలువ కుండా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం విస్తృతంగా డీసిల్టింగ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో డీసిల్టింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వర్షాలు పడిన రోడ్లపై వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 46వ డివిజన్ ఐరన్ యార్డ్, 44వ డివిజన్ బైపాస్ రోడ్‌లో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని, సర్కిల్-2 పరిధిలో సింగ్ నగర్ ఫ్లైఓవర్ నుండి నూజివీడు రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లోని ఔట్‌ఫాల్ డ్రెయిన్లలో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నాయని, సర్కిల్-3 పరిధిలోని గుణదల, ఆటోనగర్ గుంటతిప్ప డ్రెయిన్లలో డీసిల్టింగ్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలి

విశాలాంధ్ర- విజయవాడ కార్పొరేషన్ : ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వతమైన పరిష్కారాన్ని అందించాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆయా శాఖాధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఇన్‌చార్జి కమిషనర్ సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించే విధంగా ఆయా శాఖాధికారులు సమన్వ యంతో పనిచేసి వారికి ఎలాంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీ సం జయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి.సృజన, ఎస్ఈలు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఇన్‌చార్జి సీఎంవోహెచ్ డా.గోపాల్‌కృష్ణనాయక్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, హార్టీకల్చర్ డీడీ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒకేసారి పన్నులు చెల్లించి 5 శాతం రిబేట్ పొందండి : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు 2025-26 సంవత్సరం ఇంటి, ఖాళీ స్థలాల పన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని వీఎంసీ డిప్యూటీ కమిషనర్ జి.సృజన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్నుపై రాయితీ కల్పించిన నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం నగరంలోని క్యాష్ కౌంటర్లే కాకుండా సచివాలయంలో, ఆన్‌లైన్‌లో కూడా చెల్లించవచ్చని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ఏడాది ఇంటి, ఖాళీ స్థలాల పన్ను ఏక మొత్తంలో చెల్లించి ఐదు శాతం రాయితీని పొందాలని సూచించారు.

వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా చల్లపల్లిలో ముస్లింలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. సోమవారం ఉదయం స్థానిక పెద్దమసీదు వద్ద ర్యాలీ ప్రారంభమై ప్రధాన సెంటరు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుని తిరిగి మసీదు వరకు సాగింది. తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, తహసీల్దార్ డి.వనజాక్షికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీం ఘోరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న వక్స్ సవరణ బిల్లు ముస్లింల మనోభావాలు దెబ్బతీసేదిగా ఉందన్నారు. ముస్లిం ఆస్తులపై, సంస్థలపై, అధికారాలపై దాడిచేసే విధంగా బిల్లు రూపొందించబడిందని ఆందోళన వెలిబుచ్చారు. సవరణ బిల్లును వెనక్కి తీసుకుని ముస్లింల మనోభావాలు కాపాడాలని కోరారు. ముస్లిం ప్రముఖులు షేక్ అబ్బు షరీఫ్, మీర్ రిజ్వాన్, మగబుల్ సాబ్, ఆలిం రజా, అబ్దుల్ కమాల్, అన్వర్ భాష, మహమ్మద్ కరీముల్లా, అర్షద్, రౌఫ్, గయాజ్, ఇబ్రహీం, అమీద్, కరీముల్లాఖాన్, షేక్ సిలార్లతోపాటు పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పాలీక్యాబ్ ఇండియా నుంచి సూపర్ ఆర్ఓఐ ఫ్యాన్లు

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): ఎలక్ట్రికల్ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న పాలీక్యాబ్ ఇండియా, సూపర్ ఆర్ఓఐ శ్రేణిని విడుదల చేయటం ద్వారా ఫ్యాన్ కేటగిరీలో తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. కొత్త ప్రమాణాలను నిర్దేశించటానికి రూపొందించబడిన ఈ వ్యూహాత్మక కార్యక్రమం, ఫ్యాన్ల కేటగిరీ కోసం పెట్టిన పెట్టుబడిపై రాబడి (ఆర్ఓఐ)ని పునర్నిర్వచించడం లక్ష్యంగా పెట్టు కుంది. ఈ శ్రేణి అధిక పనితీరు, మెరుగైన రీతి లో విద్యుత్ ఆదా, ఆధునిక సౌందర్యానికి వాగ్దానం చేస్తుంది.

అంగన్వాడీ టీచర్‌ను వేధించిన టీడీపీ నేత అరెస్ట్

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: పల్నాడు జిల్లాలోని అంగన్వాడీ టీచర్‌పై టీడీపీ నేత బొద్దు వెంకటేశ్వరరావు లైంగిక వేధింపులకు పాల్పడడం కలకలం రేపింది. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లిలో స్వర్ణలత అనే మహిళ అంగ న్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. ఇటీవల తన భర్త చనిపోతే రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తానని రూ.లక్ష తీసుకున్నారని బాధితురాలు ఆరోపించింది. అలాగే కోరిక తీర్చమని వేధిస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారం క్రితం అంగన్వాడీ టీచర్ స్వర్ణలతను ఫోన్‌లో అసభ్య కర వేధిం పులకు గురిచేసిన గ్రామ టీడీపీ నాయకుడిపై ఎమ్మెల్యేకు అంగన్వాడీ టీచర్ స్వర్ణలత ఫిర్యాదు చేసింది. దీనితో గ్రామ టిడిపి నాయకుడిపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరమే మహిళకు న్యాయం జరిగే టట్టు చూడాలని పోలీసులను ఆదేశించారు. దీంతో సత్తెనపల్లి రూరల్ పి యస్‌లో బాధితురాలు ఫిర్యాదు తో, సత్తనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని న్యాయం చేయ లంటూ బాధితురాలు ముఖ్యమంత్రి కి సైతం సెల్ఫీ వీడియో చేసింది. అంగ న్వాడీ టీచర్ స్వర్ణలత సెల్ఫీ వీడియో వైరల్ అయింది. తనను ఆ గ్రామం టిడిపి నాయకుడు బొద్దు వెంకటేశ్వర్లు అసభ్యంగా దూషిస్తున్నాడని పెట్టిన వీడి యోకి స్పందనగా సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నింది తుడు బొద్దు వెంకటేశ్వరరావును అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపించడం జరిగిందని సత్తెనపల్లి డి.ఎస్.పి హనుమంతరావు తెలిపారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మంచి ఆహార అలవాట్లతో పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణ, ప్రాధాన్యత పై రూపొందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం, మనుగడను పెంపొందించడంతో పాటు ప్రసూతి, శిశు మరణాలపై అవగాహన కల్పించేలా జిల్లాలో మాతా శిశు సంరక్షణ, సంక్షేమ సేవలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా గర్భధారణ, ప్రసవ సమయంలో మహిళలు, పుట్టిన నెలలోపే శిశువులు మరణించం దురదృష్టకరమన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా నవజాత శిశువుల మరణాలను తగ్గించే లక్ష్యాలకు చేరువ కావాలన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యం పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు మాతా శిశు మరణాల నివారణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, డిఎం అండ్ హెచ్‌వో డా.సుహాసిని, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారి జ్యోతి పాల్గొన్నారు.

పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి: దేవా లయం లాంటి విద్యాలయాన్ని అభి వృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యత అని పెద్దకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు సోమవారం మండల కేంద్ర మైన అమరావతి లోనే శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో నిర్మించిన అదనపు గదులను రాజ్యసభ సభ్యులు కనకమెడ రవీంద్రతో పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రవీణ్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సిబ్బంది కొరతను పరిష్కార మార్గం వైపుకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు . రాష్ట్రంలోనే వివిధ పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అమరావతి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు యాదవ్. ఉపాధ్యక్షులు మంగిశెట్టి శ్రీనివాసరావు. అమరావతి మండల తహసీల్దార్ దానియేలు. స్థానిక ఎంపీడీవో పార్వతి, తెలుగుదేశం మండల అధ్యక్షులు మల్లాది విష్ణు, తెలుగుదేశం పార్టీ నాయకులు కన్య ధార వసంతరావు, పెనుముంచు రామకృష్ణ ,ఎస్కే అల్లా బక్షు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు పాల్గొన్నారు.